Reg. No. 1118

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

నిడిపతిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 5-8-42 * No. 122

కాంగ్రెసు కార్యసంఘ సమాలోచనల ప్రారంభం

అలహాబాదు, వార్ధా తీర్మానముల పరిశీలన

ప్రభుత్వ ప్రచార వైఖరికి విచారము

అ. భా. కాం. సంఘ సమావేశమున కేర్పాట్లు

(ప్రత్యేకవిలేఖరి)

బొంబయి, ఆగస్టు 4:—

కాంగ్రెసు వర్కింగుకమిటీ నేడు మధ్యాహ్నమివట బిర్లాహౌసులో సమావేశమైనది ఈ సమావేశములో వార్ధా వర్కింగుకమిటీ సమావేశము నందు 'బ్రిటిషువా రిదేశమును వదలిపోవలెను.' అని అంగీకరించిన తీర్మానమును, సం. రా. ములు, బెంగాలు, ఒరిస్సా మున్నగు రాష్ట్రములలో రాజకీయఖైదీలను, కమ్యూనిస్టు సభ్యులను కొందరను విడుదలజేయకుండుటయు, యింకను అరెస్టుచేయుటయు, ప్రజలసొత్తు స్వాధీనము చేసుకొనుటను గురించి కాంగ్రెసుచేసిన తీర్మానమునై ప్రభుత్వప్రకటనయు, ప్రజలకు ఆహారద్రవ్యములు మున్నగు నవసరములు సమముగ లభించుటను గురించియు మరికొన్నివిషయములును చర్చకువచ్చును.

ఈ మధ్య బ్రిటనులోను, అమెరికాలోను, పైబాలోగూడ అనామక పత్రికలు సైతము చేయుచున్న కాంగ్రెసు ప్రతికూల అఖండప్రచారమునకు కాంగ్రెసు నాయకులు ఆశ్చర్యపడిరి. అ. భా. కాం. సంఘము సమావేశమగులోపల నిట్టి ప్రచార మింకను యెంతో జరుగవచ్చును.

భారతప్రభుత్వప్రచారము

ప్రభుత్వమువారు కొన్ని వారముల క్రిందట అలహాబాదులో అ. భా. కాం. సంఘ కార్యాలయము సోదాచేసి కొన్నిరికార్డులను పట్టుకొని వాటిని ప్రకటించినందుల కిచట చాల విచారముగ నున్నది. ఆ పట్టుకొన్న రికార్డులలో అలహాబాదు వర్కింగుకమిటీ సమావేశములో సభ్యులు మాట్లాడిన అంశములు కొన్నిసర్దులు గామాత్రము వ్రాయబడినవి గలవు. అవి యేమాత్రమును సభ్యుల అభిప్రాయములు గాని, నాయకుల అభిప్రాయములను గాని వ్యక్తముచేయుట లేదు.

ఇప్పుడిచట అలహాబాదు వార్ధా వర్కింగుకమిటీ సమావేశములందు జేసిన తీర్మానములను పరిశీలించుచున్నారు. ఇదివరలో కలిగిన అనుభవముమీదను, అత్యంత క్లిష్ట పరిస్థితులేర్పడనున్నందునను, వర్కింగుకమిటీ సభ్యులుదీర్ఘముగా అందరునుగట్లాడేదాని వ్రాసుకొనుచుండకుండా క్లుప్తముగా నంతేను ముగించుమార్గము నవలంబింపవలెనని కాంగ్రెసు నాయకుల అభిప్రాయమైయున్నది. అయినను యీ సమావేశములందు మిత్రులు ఒకరికొకరు తమ మనసులోని మాటలను రహస్యముగ చెప్పుకొనుచుండగా వాటిని వ్రాతపూర్వకముగా నుంచుకోనక్కరలేదని వారి అభిప్రాయము.

వర్కింగ్ కమిటీ సమావేశం

బొంబాయి, ఆగస్టు 4:—

ఇవ్వాళ మధ్యాహ్నము కాంగ్రెసు వర్కింగుకమిటీ మూడుగంటలు చర్చలనంతరమట్లును, రాజకీయ పరిస్థితినిగురించి సామాన్యముగ చర్చించినట్లును కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజదుగారు అసోసియేటెడు ప్రతినిధితో చెప్పిరి. ఈచర్చల సమయమున గాంధిమహాత్ముడుండెను. వర్కింగ్ కమిటీ మరల రేపుదయం 8-30 గం సమావేశమగును. డా॥ సయ్యదు మహమ్మదుగారు కూడా నేటి సమావేశమునకు హాజరైరి.

ఈసమావేశమున అలహాబాదులో మేనెలలో జరిగిన వర్కింగ్ కమిటీ కార్యక్రమాంశములను భారత ప్రభుత్వమువారు ప్రకటించుటను గురించియు ఆప్రకటనపై గాంధి మహాత్ముడును పండిత జవహర్లాలు నెహ్రూగారును చేసిన ప్రకటనల గురించియును చర్చించిరి.

5వ తేదీ ఉదయం వర్కింగుకమిటీ సమావేశమైనపుడు దేశములో వార్ధా తీర్మానముపై చెలరేగిన అభిప్రాయములనుగురించి చర్చించెదరు. రాజకీయ ప్రతిష్టంభనము తొలగుటకు జేయబడిన వివిధ సూచనలను గురించియు నాలోచించెదరు.

అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశము యేర్పాటు

శుక్రవారం సమావేశంకానున్న అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ నిమిత్తము గోవాలియా టాంకు మైదానంలో 7500 మందికి సరిపోయే పెద్ద సందిరి వేసిరి. ఆ ఆవరణంతయు 36 వేల చదరపు అడుగులుండును. పందిరిలోపల పెద్దపెద్ద మార్గము లేర్పాటుచేసిరి. అ. భా. కాం. సంఘసభ్యులకు పత్రికా విలేకరులకు బల్లలు కుర్చీలు యేర్పాటు చేసిరి. భారత, విదేశీయపత్రికా ప్రతినిధులు దాదాపు మూడువందమంది వచ్చెదరను కొనుచున్నారు. ఈసారి వెనుకటివలె నేల మీద వెదురుచాపలమీద కూర్చోక్కరలేదు. ప్రేక్షకులకుగూడ కుర్చీలు సోఫాలు యేర్పాటుచేసెదరు. రాష్ట్రీకాంగ్రెసు సంఘములవారు పదిరూపాయలమండి 500/-లు రూపాలు వరకు టిక్కెట్లు నిచ్చుచున్నారు.

ఈసమావేశమునకు అ. భా. కాం. సంఘ సభ్యులే కాక రాష్ట్రీకాంగ్రెసు స్వయంరక్షణసంఘముల నిర్వాహకులను గూడ ఆహ్వానించిరి. బొంబాయి రాష్ట్రీకాంగ్రెసు సంఘమువారే వీరందరకును భోజన వసతులను జేసిరి.

బొంబాయి మేయరు మెహరాలీ గారు కాంగ్రెసు సంఘసభ్యులకు యితర ఆహూతులకు ఆగస్టు 7 నే విందుచేసెదరు.

పందిరిలో 250 పంఖాలను వేసిరి. బాగా వర్షాలు కురుస్తుండటంచేత పందిరిపైన అంతా డబ్బాలుటార్పాలిను వేసిరి.

ఆంధ్రసభ్యుల ప్రయాణం

కాకినాడ, ఆగస్టు 4:—

శ్రీ మల్లిపూడి పల్లంరాజు, మొసలికంటి తిరుమలరావుగార్లు 7 వ తేదీ అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశానికి హాజరగుటకు యీరోజున బయలుదేరి బొంబాయి వెళ్లిరి.

(స్వ. వి.)

కాంగ్రెసుప్రతిష్ఠకు భంగము కలుగదు

కాంగ్రెస్ కార్యాలయమునుండి తీసుకొనిపోయిన పత్రములను ప్రచురించుట గర్హ్యము

వర్కింగుకమిటీ సభ్యులెవ్వరు సిగ్గుపడ నవసరములేదు

గాంధిమహాత్ముని ప్రకటన

బొంబాయి, ఆగస్టు 5:—

పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు గాంధిమహాత్ము డీక్రింది ప్రకటనము గావించెను:—

ప్రభుత్వమువారి కీపత్రము దొరికిన విధమునుగూర్చి ఒకటి రెండు మాటలు చెప్పదలచుచున్నాను. అ. భా. కాం. కమిటీ కార్యాలయమును సోదాచేసి, పత్రములను తీసికొనిపోవుటయం దవలంబించినపద్ధతిగర్హ్యమైనది. కాంగ్రెసు అక్రమసంఘము కాదు. దేశమునకై పాటుబడు జాతీయసంస్థ లన్నిటికంటె కాంగ్రెసు పురాతనమైనదని అందరు అంగీకరించుచునే యున్నారు. కాంగ్రెసు ప్రతినిధులు 7 పెద్ద రాష్ట్రముల లోని రాజ్యాధికారము నెరపియుండిరి. దేశపరిపాలనమునందు కాంగ్రెసుమంత్రులు చూపిన బుద్ధికుశలతను, తమ విధులను నిర్వర్తించుటయందు కాంగ్రెస్ మంత్రులు చూపిన భక్తిశ్రద్ధలను గవర్నరులందరు, ప్రశంసించియుండిరి. ఇట్టిసంస్థను ప్రభుత్వమువారు సోదాచేయకుండ నుండవలసినది.

సిగ్గుపడవలసిన దేమియు పత్రములలో లేదు

తాము తీసుకొనివెళ్లిన పత్రములను ప్రభుత్వమువారు అక్రమముగను పయోగించుట మరింత గర్హ్యము. ఆపత్రములను అ. భా. కాం. కమిటీ వారి గమనమునకు తెచ్చి, అందువిషయమై సదరు కమిటీ వారేమిచెప్పుదురోవిని, తరువాత వారు దానిని బహిరంగముగా సద్వినియోగించుకొనవలసినది. వర్కింగుకమిటీసభ్యులకు కళంకమాపాదింప హోండిపార్టుమెంటు వారెంత ప్రయత్నించినను, పత్రములయందలి విషయములు కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగము కలుగజేయునవికావు. పత్రములలో గల విషయములను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడెవ్వడు సిగ్గుపడవలసిన అవసరములేదు.

నేను పైని వివరించిన విధముగా ప్రభుత్వమువారు పత్రములను పట్టుకొనిపోయి, ప్రభుత్వము ప్రజలుగూడ చాల కష్టదశయందున్న సమయమున వానిని బహిరంగముగా ఉపయోగించుకొనిరి. ఇందు విషయమై పత్రికల వైఖరి యెట్టిదిగా నుండవలెనో నాకు తెలియదు. ఈవిషయమును పత్రికల వారే నిర్ణయించుకొనెదరు గాక!

అక్షరాజ్యములు గెలుచునని మీ ఉద్దేశ్యమా?

ప్రశ్న: జర్మనీ, జపాను యుద్ధములో జయించునని మీ రభిప్రాయపడుచున్నట్లు పత్రములలో నెహ్రూగారు గావించిన ప్రకటనలనుండి సారాంశము తీయవచ్చును మీ అభిప్రాయ మిదియేనా?

ప్రత్యుత్తరము: ప్రభుత్వమువారు ప్రకటించిన పత్రముపై పండిత నెహ్రూగారు గావించిన ప్రకటనను మీరు నాకుదయతో చూపితిరి. ఆయన సమగ్రముగా నిష్కపటముగా సంజాయిషి చెప్పియున్నారు. కనుక మీప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగవలసిన అవసరమేలేదు. ఆయన అభిప్రాయముతో నేను సంపూర్ణముగా నేకీభవించుచున్నాను. వర్కింగ్ కమిటీకి నేను పంపియుండిన చిత్తు తీర్మానముపై పండితుని స్వకీయాభిప్రాయమది. కాని చిత్తులో అనేకవిషయములు స్పష్టము కావలసియుండెను. ఆచిత్తును నేను మీరాబెనుద్వారా పంపితిని. చిత్తులోని విషయములను నేను మీరాబెనుకు, సేవాగ్రామములోనుండిన యితర మిత్రులకు వివరించి చెప్పితిని. కాంగ్రెసు విదేశాంగ విధానము విషయమై నేను బుద్ధిపూర్వకముగా వదలివేసితినని యును, చీనా, రష్యాల విషయమై ఏమియు చెప్పలేదనియు నేను వారికి తెలియజేసితిని. విదేశాంగ విషయములలో నెహ్రూగారు బాగుగా తెలిసినవారగుటచేత ఆ భాగములను ఆయన పూర్తిచేయవచ్చునని నేను కోరితిని.

జర్మనీ, జపాను గెలువజాలవు

జపాను, జర్మనీ గెలుచునని ఏమరుపాటునైనను నేను చెప్పియుండలేదు. పైగా, బ్రిటెను సామ్రాజ్యతత్త్వమును విడవాడుటతో జపాను, జర్మనీలు గెలువలేవను అభిప్రాయము ననేకసారులు హరిజనులో ప్రకటించియుంటిని. బ్రిటెను దీడవలెనని నేను వాంఛింపను. కాని వా వాంఛకు వ్యతిరేకముగా బ్రిటెనుకును మిత్రమండలికిని అపజయము కలుగునచో, 150 సంవత్సరములనుండి అవలంబించుచున్న సామ్రాజ్యతత్త్వమును ఈ క్లిష్టసమయమునగూడ బ్రిటెను పెంకెగా విడనాడకపోవుటవలననే కలుగును. ఘనీజయమును ఇంపీరియలిజమును కల సూక్ష్మభేదము పండితునికిని నాకును తెలియును. కాని ఈ భేదమును సామాన్య ప్రజలు తెలిసికొనజాలరు. ఈ రెండు వేరువేరు దినుసులు కావనియు, ఈ రెంటికి తరతమ భేదములుమాత్రమే కలవనియు వారనుకొందురు. కనుక ఈ కళంకమును బ్రిటెను తొలగించుకొనవలెననియు, ఈ కళంకమును బ్రిటెను తొలగించుకొనునట్లు అమెరికా చేయవలెననియు, అప్పుడు విజయము కలుగుననియు నేను చెప్పుచుంటిని. బ్రిటెను

(2-వ పేజి చూడుడు)

ఈవిధమైన ప్రచారం గౌరవప్రదం కాదు

పండిత నెహ్రూ ప్రకటన

పండిత జవహర్లాల్ నెహ్రూగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.—

అ. భా. కాం. కమిటీ కార్యాలయ సోదాలో దొరకిన కొన్ని పత్రములను ప్రచురించుచు ప్రభుత్వమువారు గావించిన ప్రకటనను నేనిప్పుడే చూచితిని. అవమానకరములును, అపకీర్తికరములు నగు నిట్టి పద్ధతులను ప్రభుత్వమువా రవలంబించుట ఆశ్చర్యము కలిగించుచున్నది. సాధారణ సమయములలో నిట్టివానికి ప్రత్యుత్తరమొసంగ నవసరములేదు. కాని ప్రజల మనస్సులలో దురభిప్రాయ మేర్పడు నవకాశ ముండుటచే కొన్ని విషయములను స్పష్టము గావింతును.

నహాయ కార్యదర్శి వ్రాసుకొన్నది అసంతృప్తికరవం

వర్కింగ్ కమిటీలో జరుగు చర్చలను వివరముగా నమోదుచేసికొనుట మా ఆచారముకాదు. తుది నిర్ణయములనే నమోదుచేసుకొనుచుందుము. ఈ సమయమున సహాయ కార్యదర్శి తన స్వంత ఉపయోగమునకు కొన్ని విషయములు వ్రాసికొనెను. అవి బహు క్లుప్తముగానున్నవి. అక్కడక్కడ ఒక వాక్యమును మాత్రమే ఆయన వ్రాసికొనెను. చాలరోజులు దీర్ఘముగా జరిగిన చర్చను ఆయన క్లుప్తముగా వ్రాసికొనెను. సందర్భ శుద్ధిలేకుండ ఆయన కొన్ని వాక్యములు వ్రాసికొనెను. వానివలన తప్పు అభిప్రాయ మేర్పడును.

(3-వ పేజి చూడుడు)

సర్వపక్ష సమావేశం

ప్రస్తుత కష్టాలు దాటుటకు మార్గం

'లండను టైమ్సు సూచనలు'

కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మాన ఖండన

లండన్, ఆగస్టు 5:—

అలహాబాదు కాంగ్రెసు వర్కింగుకమిటీ చర్చలకు సంబంధించిన పత్రములను భారత ప్రభుత్వమువారు ప్రకటించినందున వాటిని గురించి నేడు వెలువడిన లండను టైమ్సుపత్రికలో ప్రధాన వ్యాసములో యీలాగు వ్రాయబడెను.

ఈ పత్రములవల్ల కొత్తవిషయము లేవీ వెల్లడికాలేదు. గాంధిగారి మనస్సును భారతకాంగ్రెసు కార్యసంఘ సభ్యుల మనస్సులను యేలాగు పనిచేస్తున్నదీ వీటివల్ల మరింత స్పష్టముగా వెల్లడియైనది. యుద్ధములో పాల్గొనవలసిన బాధ్యతనుంచి తప్పించుకొనుటయే వీరి ముఖ్యోద్దేశము. అందువల్లనే యితర పార్టీలవారితో సమాధానమును కుదుర్చుకొనుటకు తమ కవకాశము లభించినాకూడా వీరు దాని నుపయోగించుకోలేదు. ఇండియాలో ప్రధానములైన అన్ని రాజకీయ పార్టీలవారికిన్ని యేకీభావము కలిగినయెడల యిప్పుడుకూడా భారత ప్రభుత్వాధికారమును వశపరుచుకొనుటకు వీరి కవకాశమున్నది. అది కాంగ్రెసువారి చేతిలోని పని. అటుతరువాత వీరందరు కలసి స్థిరమైన రాజ్యాంగవిధానమునుకూడా సిద్ధపరచగలుగుతారు. యుద్ధము ముగిసిన తరువాత ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యము విధిగా లభిస్తుంది. వీరీలాగుచేస్తే అతి దారుణమైన యీ యుద్ధ సమయములో ప్రభుత్వకార్యములను కొనసాగించవలసిన బాధ్యతను యీ పార్టీలందరున్నూ ముఖ్యముగా కాంగ్రెసువారున్ను వహించవలసివస్తుంది ఈ బాధ్యతను వహించుటకు గాంధిగారి కసలే యిష్టములేదు. అందువల్లనే క్రిప్సుగారి సూచనలను గాంధిగారు తిరస్కరించారు. ఈ సూచనలనుగురించి గాంధిగారు వ్రాసిన మొదటి వ్యాసములోనే యీ విషయమును గాంధిగారు స్పష్టముగా వెల్లడించారు. వార్ధాలో కార్యసంఘ సభలో చర్చింపబడుటకు గాంధిగారు వ్రాసిన చిత్తు తీర్మానములో యీవిషయమింకా చాలా స్పష్టముగా వున్నది. దానికి నెహ్రూగారు మొదలైనవారంగీకరించలేదు. వారు కూడా దానినంగీకరించుటకు నెహ్రూగారి సూచన ప్రకారము కార్యసంఘ సభవారు దానిలో చాలా సవరణలను చేశారు. గాంధిగారు వ్రాసిన చిత్తు తీర్మానములో ప్రత్యక్ష విరుద్ధములైన అంశములు మిక్కిలి హెచ్చుగా వున్నాయి

రష్యా, చైనాల మాటలేమి?

"ఇండియాకు స్వాతంత్ర్యం లభిస్తే జాతీయప్రభుత్వమువారు మొట్టమొదటనే జపానువారితో రాయబారాలను జరుపుతారేమో అని కూడా నేను కుంటున్నాను." అనే వాక్యముకూడా దీనిలో వున్నది. మనుష్య మాంసమును తినుటకలవాటుపడిన పెద్దపులిని మార్కొనుట లేక రష్యా చీనా మొదలైన మిత్రమండలి దేశాలన్నిటికికూడా ద్రోహము చేయుటకు ఇండియా స్వాతంత్ర్యము నుపయోగించుట యీరెండిటిలో యేది మిక్కిలి అధమమైన పద్ధతియో తెలుపుట సులభమైన పనికాదు. ఇవి రెండు కూడా ఆత్మవంచనలోనే చేరుతాయి. ఈ తీర్మానమును సభనాశనమౌదిన్నే భారతకాంగ్రెసు వారు శత్రుదేశాలతో చేరదన్న అభిప్రాయము ప్రపంచములో అన్ని దేశాలవారికిన్ని కలుగుతుంది. ముఖ్యముగా నేను చాలా అసంతృప్తమైన స్థితిలో చిక్కుకుంటాను అని నెహ్రూగారే యీ తీర్మానమును గురించి చెప్పారు ఈ తీర్మానములోని అంశములకంటే దీని ప్రతిపద్ధతియే యెక్కువ ఆక్షేపణకరముగా వున్నది. దీనిలో చాలా సవరణలు చేయబడినా కూడా యిది యిండియాలో పుచ్చిజాతుల ప్రజల కందరికి అధికమైన మనస్తాపమును కలిగించినది. బ్రిటిషువారు వెంటనే ప్రభుత్వాధికారమును వదులుకోవలెను, అని దీ లోవున్నది. అప్పుడే మవుతుంది? ఇండియా అతి సులభముగా నే జపానువారి స్వాధీన మవుతుంది. దీనికి బ్రిటను దొరతనమువా రంగీకరించనియెడల దేశమందంతటా సమష్టి సత్యాగ్రహము ప్రారంభమవుతుందని దీనిలో స్పష్టముగా వ్రాయబడెను. జపానువారు అహింసకు భయపడరు. కాంగ్రెసువారితో రాయబారములను జరుపుటకు జపానువారపలే అంగీకరించరు. ఈ సంగతి గాంధిగారికికూడా బాగా తెలిసివుంది. ఇండియాలో పెక్కుకోట్లమందికి గాంధిగారిపట్ల అత్యధికమైన పూజ్యభావమున్నది కాని గాంధిగారు మొదటినుంచీకూడా సరియైనపద్ధతిని ప్రజలను నడిపించుటలేదు. ఈ యుద్ధములోకూడా రాజకీయ పరిజ్ఞానము గల భారతనాయకులు ప్రజలను నడిపించవలసిన రీతిగా గాంధిగారు నడిపించుటలేదు. ఇతరుల నాయకత్వముకింద ప్రజలు పనిచేయగూడదని కూడా గాంధిగారు ఆజ్ఞాపిస్తున్నారు. ఇప్పుడు గాంధిగారు ప్రజలకు చెబుతూవున్న సలహా ప్రత్యక్షస్థితికి కేవలము విరుద్ధముగానే వున్నది. ప్రజలిప్పుడు గాంధిగారి సలహాప్రకారము పనిచేసినయెడల ఇండియా కెన్నటికీకూడా స్వాతంత్ర్యము కలగదు.

భారతస్వాతంత్ర్యం-సత్యాగ్రహం

ఇండియాకు శాశ్వతమైనబానిసత్వము నధిగాకలుగుతుంది. ఇండియాలో బ్రిటిషువారిఅధికారము తొలగినయెడల భారతీయులు ఇండియాను మిక్కిలి బాగుగా కాపాడుకోగలుగుతారు. అని కార్యసంఘ సభ్యులు చెబుతున్నారు గాని కార్యసంఘసభలో గాంధిగారి చిత్తుతీర్మానమును చర్చిస్తూ వీరు తెలిపిన విషయములను బట్టిచూస్తే వీరి కిటువంటి నమ్మకమున్నట్లేంలేమాత్రము కనపడలేదు. ఇటువంటి నమ్మకము వీరికి లేనేలేదని కూడా వీరుపన్నాదించిన సవరణలవల్ల తెలుస్తున్నది.

ఏలాగైనా జపానువారు ఇండియాను వశపరుచుకోకుండా చేయుటకు కావలసిన యేర్పాటులన్నీకూడా సమగ్రముగా జరగవలెనని బ్రిటను దేశీయులందరు గటిపట్టువల కలిగివున్నారు. ఇండియాకు అతిశీఘ్రముగా సంపూర్ణస్వాతంత్ర్యము లభించవలెనని కోరుచున్న భారతీయులలో యిటువంటిపట్టుదల కొంచమైనా వున్నట్లు కనపడుటలేదు. జపానువారిని తరిమివేయుటకు ఇండియా దేశీయులందరుకూడా దీక్షతో గట్టిప్రయత్నములను చేసినయడలనే యిండియాకు తత్ఫలకాలములో సంపూర్ణ స్వాతంత్ర్యము కలుగుతుంది. సత్యాగ్రహంవల్ల యిది జరుగదు. ఈ సమయములో కాంగ్రెసువారు ఇండియాలో సత్యాగ్రహమును ప్రారంభించినయెడల ఇండియా దొరతనమువారు దీనినడవనివేయుటకు సర్వశక్తులను వినియోగించుకు తప్పదు. ఇండియాలో ప్రజాప్రభుత్వ మేర్పడినప్పుటయిటువంటి తిరుగుబాటు జరిగినయెడల వారు కూడా కఠిన పద్ధతుల నవలంబిస్తారని మేము నిశ్చయముగా చెప్పగలము.

సర్వపక్షసమావేశం ఉత్తమం

ఈవిషయములో ఇప్పుడు సర్ తేజబహదరు సప్రూగారుచేసిన సూచనచాలా ప్రశంసనీయముగా వున్నది. ఇండియాలో కాంగ్రెసు ముస్లింలీగు మొదలైన అన్ని ముఖ్య రాజకీయపక్షముల ప్రతినిధులతోను కూడిన రౌండుటేబిలు సభను పెంటనే జరుపవలెనని సప్రూగారు సూచించారు. సధాన విషయములను గురించి ఇండియాలో అన్ని ముఖ్య పార్టీలకు సమభాగము కలిగితేగాని ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించదనుటకు చరిత్రలో అనేక నిదర్శనములున్నాయి.

గాంధిజి ఆరోగ్యం కొంత బాగానున్నది

అపుడపుడు విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా

బొంబయి, ఆగస్టు 4:—

డా॥ యం. డి. గిల్డరు, డా॥ జీవరాజ్ మహాత్మాగాంధిగారి ఆరోగ్యంగూర్చి యీ రీతిని ప్రకటన గావించుచున్నారు.

"మహాత్మాగాంధిగారిని యీవాళ మేము పరీక్షించాము వారిఆరోగ్యమిప్పుడు కొంత బాగానుంటున్నది. గాంధిగారి ఆరోగ్యము యిదేరీతిని అభివృద్ధి గాంచవలెనని అపుడపుడు వారు సహజంగా తీసుకొనేవిశ్రాంతి చాలాఅవసరము."

కాంగ్రెసు కార్యసంఘం

మహాత్ముని నాయకత్వం

నేటి చర్చలు

బొంబాయి, ఆగస్టు 5—

నేడుదయం బొంబాయిలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమైనది. దేశములోని రాజకీయపరిస్థితులనుగూర్చియు, వార్ధాలో చేయబడిన వర్కింగుకమిటీ తీర్మానమును గూర్చి యీదేశములోను యితరదేశాలలోను వెల్లడింపబడిన అభిప్రాయములను గూర్చి చర్చింపబడెను.

ఇంతవరకును వెల్లడింపబడిన అభిప్రాయములకు ప్రత్యుత్తరముగాను, వార్ధా తీర్మానముయొక్క పునశ్చరణగాను, ఉన్నటువంటి ఒకచిత్తుతీర్మానము వర్కింగుకమిటి ఎదుట నివేదింపబడియున్నది.

ఈ చిత్తు తీర్మానములో గాంధీమహాత్మునకు నిర్ధారణగా కొంత అధికార మొసంగబడుచున్నది.

కాంగ్రెసుసభవారి కోరికలను తిరిగి యీ చిత్తు తీర్మానములో నురొకమారు క్రొత్తగా నిర్వచింపబడెను. కాంగ్రెసు కోరిక ప్రకారం నెరవేర్చబడనియెడల కాంగ్రెసు మహాసభవారు వార్ధా తీర్మానమును అమలు పరచుట తప్ప గత్యంతరము లేదని యీ చిత్తుతీర్మానములో కలదు.

రౌండుటేబిలు సభా సమావేశ సూచన

రౌండుటేబిలు సభ నొకదానిని సమావేశ పరచవలెనని సర్ తేజబహదూరు సప్రూగారు సూచించియుండిరి. కాని యీ సలహాను కాంగ్రెసు నాయకులు హర్షించుట లేదు. అటువంటి రౌండుటేబిలుసభా సమావేశ సంకల్పమును గవర్నమెంటువారు త్యగిన పరతు నిర్ణయములతో సూచించిన యెడల, అప్పుడు ఆవిషయమై కాంగ్రెసు వారు ఆలోచింపగలరు.

సభలో 2, 3 దినములు చర్చలుజరుగునని అజదుగారు అసోసియేటెడ్ ప్రతినిధితో చెప్పిరి.

వర్ధా తీర్మానముగాక, దేశములోని రాజకీయపరిస్థితులను గూర్చిన తీర్మాన మొకటి తయారుచేయబడి అఖిలభారత కాంగ్రెసుకమిటీ యెదుట నివేదింపబడును

ఆంధ్రసభ్యుల ప్రయాణం

టపేమనారి వాసిమక్కువదగినదిమనది

FRENCH POLISH

FOR POLISHING FURNITURE

MADE FROM DENTURED SPIRIT

SIMPLEX

CHARMINAR BRAND

REGD. MANUFACTURED BY TRADE MARK

SIMPLEX D. E. P. CO

నైజాము డొమినియనులకు సోల్ యేజంట్లు:

నైజాం ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.



దీనిని పారద్రోల యీ విధంగాయుండుము

సిరోలిన్ 'రోచ్'

దగ్గులను పడిసెమును నిర్మూలించును.

ప్రకటన

శ్రీ సింహాచలం దేవస్థానం యిలాకా పుట్టుకొప్పల బంగళాలో సన్ 1851 ఫసలీలో జమ వచ్చిన 4413 పానుల జుట్టు తే7-9-42ది సోమవారం సింహాచలం కోవెల ఆఫీసులో మధ్యాహ్నము 4 గంటలకు బహిరంగముగా వేలంవేయబడును.

బెంగాలు-నాగపూరు రైల్వేలైనులో నున్న సింహాచలంస్టేషనుకు పూరు 3 మైళ్లదూరము. వివరములు తెలుసుకొనగోరువారు శ్రీసింహాచల దేవస్థానం టెంపిల్ అమీన్‌గారికి వ్రాసి తెలుసుకొనగలరు.

(Sd) K. N. Anantharaman,
ఎస్టేటు మేనేజరు, విజయనగరం.

కావలెను

బోర్డుహైస్కూళ్లలో విద్యార్థులకు హార్టికల్చరలు (తోటపని) నేర్పుటకు గాను, అర్హతగల ఉపాధ్యాయులు కావలయును. వారి సర్టిఫికెట్టులు, వయస్సు మొదలగు వివరములతో దరఖాస్తులు తూర్పుగోదావరి జిల్లా బోర్డు ప్రెసిడెంటుగారికి ది 15-8-1942 తేదీలోపున పంపవలెను. తీరము నెల 1-కి రు. 30-2/b-60. పూర్వానుభవముండుట మేలు.

కాకినాడ, 1-8-1942 — మ. పల్లంరాజు, జిల్లాబోర్డు ప్రెసిడెంటు.

కడపజిల్లాబోర్డు, కడప

ఈ బోర్డుక్రింద యిద్దరు ఎల్. టి. అసిస్టెంటుల ఉద్యోగములకు దరఖాస్తులు కావలెను. నిమ్నజాతులు, క్రిస్టియనులు, మహమ్మదీయులు, బ్రాహ్మణేతర హిందువులకు చెందినవారిలో తెలుగు రెండవ భాషగా తీసికొని ఫికికల్ సైన్సు, మాథమాటిక్సులలో ఎల్. టి ప్యాసయినవారు మాత్రమే దరఖాస్తులు పంపుకొనవలెను. ఈ సంవత్సరము స్కూలు యూనివర్సల్ మాత్రమే తాత్కాలికముగా సదరు ఉద్యోగములు ఉండును.

(సం.) కే. రామసుబ్బయ్య, ప్రెసిడెంటు.

మద్రాసు పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులో

అత్యావసరపరిస్థితులకుగాను తాత్కాలికముగా సూపర్‌నైజరులపదవికి, ప్యాసైన అప్పర్ సబార్డినేట్లు లేదా ఇంజనీరింగులో డిప్లమా పొందినవారు, లేదా గిండి యింజనీరింగ్ కాలేజీలో చదివిన బి.యి.లు లేదా దానికి సరియైనయోగ్యతలు కల వారివద్దనుండి, చీఫ్‌యింజనీరు, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (జనరల్) గారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు కేవలము తాత్కాలికము మాత్రమే. ఈ డిపార్టుమెంటులోని మామూలు సూపర్వైజర్లకువలె వీరికి తదుపరిఉద్యోగమునకు యెట్టి క్లెయిమువుండదు. ముందు తెలుపకుండగనే, యెప్పుడైనను తీసివేయబడవచ్చును. అప్పర్ సబార్డినేటు యోగ్యతలుగలవారికి నెలకు రూ. 70/- లు వంతునయినను బి యి. లకు నెలకు రూ. 100/- వంతునయినను జీతము లివ్వబడును. దరఖాస్తులు చీఫ్ యింజనీరు, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, (జనరల్) చేపాక్, మద్రాసునకు పంపుకొనవలెను. కడరుసైన "పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులో టెంపరరీ సూపర్వైజరు పదవికి దరఖాస్తు" అని వ్రాయవలెను.

యల్. వెంకటకృష్ణ అయ్యర్,
చీఫ్ ఇంజనీరు, పి. డబ్లియు. డి. (జనరల్).

భగవద్గీత - బైబిల్ - కొరాను

పేజీలు 1018 పుటలు రెండవ ముద్రణము.
క్యాలికో బైండు. రూ. 4-0-0
మహా త్రయముల జీవితములు ,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యజీవితము ,, 2-0-0
మూడు బళిసారికానువారికి రు. 6-0-0 మాత్రమే
పోస్టేజి రు. 1-6-0 వేరు.
వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)

మూప్రసిద్ధౌషధములనుఒకసారివాడినూడుడు:
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సుపక్వ సంజీవకదనము (సర్వ మేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ బ॥ దశమి
1942 సం॥ ఆగస్టు 6 గురువారం
సూ॥ ద రా 10-5 రో తె 4-24 వర్జ్యం రా 7-37 మొ 9-23 కు.
బ॥ ఏకాదశి ఆగస్టు 7 శుక్రవారం
సూ॥ ఏ రా 12-0 మృ పూర్తి వర్జ్యం ప 10-38 మొ 12-25 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ ఆగస్టు 5 తేది బుధవారము

దుష్ప్రచారము

గాంధి మహాత్ముడు, మేనెలలో జరిగిన కాంగ్రెసు కార్యసంఘమునకు పంపిన తీర్మానము ముసాయిదాను, దానిపై కార్యసంఘసభలో జరిగిన చర్చల సారాంశమును, ప్రచురించుటయందు భారత ప్రభుత్వమువా రవలంబించిన పద్ధతి ప్రతివారును గర్హింపదగియున్నది. కార్యసంఘచర్చలు బహిరంగపరచుటకు గాని, ఇతరులకు దెలియుటకు గాని ఉద్దేశింపబడినవి గావు. ఆసమావేశములందు సభ్యులు చర్చనీయాంశముల గురించి, హృదయాంతరాళమును విప్పి, మంచిచెడ్డల నన్నిటిని సమగ్రముగ చర్చించుకొనెదరు. కార్యసంఘము వారిచే తీర్మానరూపముగ ఆమోదింపబడి, వెల్లడింపబడువరకు, వాని కెట్టి ప్రాధాన్యత యుండదు. కార్యసంఘసభ్యులు ఏదో "కుట్ర" పన్నుచుండి రని భావించినచో దప్ప, ఇట్టి చర్చలకు సంబంధించిన పత్రములను ప్రభుత్వము వారు వశపరచుకొనుట క్రమము గాదు. వశపరచుకొనినను, వాని నీ విధముగ ప్రకటించుట, నీతిబాహ్యము.

ఈ ప్రకటనవలన, కాంగ్రెసు కార్యసంఘసభ్యులను, గాంధిమహాత్ముని "రహస్య విరుద్ధచర్యలను బయటబెట్టుచుంటిమ"నియు, దీనితో కాంగ్రెసు నిందపడి శిథిలమైపోవునని యు, అంతట భారతస్వాతంత్ర్యోద్యమముగూడ కూలిపోవునని యు, బ్రిటిషు అధికారులు తలచినటులున్నది. కాని ఆ పత్రములను జాగ్రత్తగ చదివిన యెడల, వారి ఆశల కెచ్చటను అవకాశము కనుపింపదు. ఆ నివేదికయందు వేర్వేరు సభ్యులు వెలిబుచ్చిన భావములు, వారదివరకును, అటుతరువాతనుగూడ బహిరంగముగ వెల్లడించుచున్నవే గాని కొత్తవిగాదు. లోపల ఒకమాట, పైకి మరియొక మాట, కార్యసంఘసభ్యులయందు కనుపింపదు. అందు చే ఇపుడు వెల్లడింపబడిన నివేదికవలన కాంగ్రెసు నాయకులయెడల, ప్రజలకు గౌరవము అతిశయించునే గాని ఏ మాత్రమును దగ్గదు. గాంధిమహాత్ముని తీర్మానమునందలి విషయముల గురించి గూడ మరు గెద్దియును లేదు. దానిని ఆమోదించి ప్రకటింపవలెననియె మహాత్ము డాతీర్మానమును కార్యసంఘమునకు పంపెను. వారు దాని నామోదించియున్నచో, అపుడే బహిరంగముగ ప్రకటింపబడి యుండెడిది. కనుక, దీనియందు గూడ, కాంగ్రెసునాయకులు దాచుకొనగోరునది గాని, ప్రభుత్వము వారు వెల్లడించి కాంగ్రెసు రహస్య తంత్రముల బయల్పరచినది గాని యేదియును లేదు. ప్రభుత్వమువారు బహిరంగపరచిన చర్చలను, మహాత్ముని తీర్మానమును గాంచినయెడల, క్రిప్సు రాయబారములవలన, బ్రిటను భారతదేశమున కెన్నటికైనను స్వాతంత్ర్య మొసగు నని తలచుట వట్టి అడియాశయను అభిప్రాయము మహాత్మునియందు గూడ, ఎంత గాఢముగ వ్యాపించుచున్నదో మాత్రమే వెల్లడి యగును.

కార్యసంఘచర్చలనైనను మహాత్ముని తీర్మానమునైనను ఆంగ్ల దేశపు పత్రికలును, అమెరికను పత్రికలును గావించుచున్న విమర్శల జూడ, వానికి మతిచెడి గంగవెర్రులెత్తినటు లున్నది. జపాను—జర్మనీలు ఈ సంగ్రామమున జయించు నని మహాత్ముడు తలంచుచున్నటుల జవహరిలాలున కాపాదింపబడిన అభిప్రాయమును, భారతదేశమునకు పరిపాలనాధికారము వచ్చినతోడనే జపానుతో రాయబారముల జరుపవలెనని మహాత్ముడు తన తీర్మానమున గావించిన సూచనయు, ఈపత్రికలకు వెర్రెత్తించినటులున్నది. వీనిలో మొదటిది నిరాధారమైన దనియు, భారతదేశమువంటి పాలితదేశములకు స్వపరిపాలనాధికారము నొసగి వాని సహాయమును సంపాదించిననే దప్ప, బ్రిటను జయించుట దుస్తరమని మహాత్ముడు తలచుచుండెననిమాత్రమే తాను చెప్పియుంటి ననియు జవహరిలాలుగారు దెలుపుచున్నారు. అట్టి అభిప్రాయమును గాంధిమహాత్ముడు, హరిజన్ పత్రిక యందలి వ్యాసములలో అనేక పర్యాయము లిదివరకు వెల్లడించియుండెను. అటులగాక, జపాను జర్మనీలే జయించునని తనకు గాఢమగు నమ్మకమున్నచో, ఆవిధముగ వెల్లడించుటకు మహాత్ముడు వెరవడు. ఇక జపానుతో రాయబారముల గురించి—మహాత్మునిఅభిప్రాయములో కొత్త యేదియును లేదు. ప్రపంచమునే జాతియెడలను ఆతనికి ద్వేషములేదు. ఆతనిపద్ధతులు అహింసాపూర్వకమైనవ గుటచే,— వివాదముల పరిష్కారములయందు — రాయబారము లాతని పద్ధతులలో ప్రధానమగు ఉపాంగము. ఆతని అహింసాపద్ధతి ఫలవంతము గావచ్చును, కాకపోవచ్చును. ఫలవంతమగునను దృఢవిశ్వాసముతోనే ఆతడు, బ్రిటిషు ప్రభుత్వముతో గూడ 20 వత్సరములుగ అహింసాయుతమగు పోరాటమును సాగించుచున్నాడు. ఆ పద్ధతులనే అతడితర దేశములపై గూడ అనుసరించును. ఈ విషయము అమెరికను పత్రికలకును, ఆంగ్లపత్రికలకును ఇంతవరకు దెలియనిచో, అవి తమ అజ్ఞతనే నిందించుకొనవలసి యుండును. అయినను, మహాత్ముని అహింసాసిద్ధాంతమునకును, కాంగ్రెసు విధానమునకును చాల భేదము గలదను విషయము క్రొత్తగాదు. స్వపరిపాలన ఏర్పడినపిదప ఆయుధబలముతో కాంగ్రెసు దేశరక్షణకు పూనుకొనునని కాంగ్రెసువా రిదివర కెన్నియోసారులు వెల్లడించిరి. భారతీయులకు స్వపరిపాలనాధికారము లభించినపిదప గూడ శత్రునిరోధమునకు బ్రిటిషు అమెరికను సేనల నిచట నుండనిచ్చెద మనియు ఆయుధముల ధరించి శత్రుల ప్రతిఘటించెద మనియు, కాంగ్రెసు అధ్యక్షుడుగూడ వెల్లడించియుండెను. మహాత్ముడు తానందు కాక్షేపింపనని గూడ వాగ్దాన మొసగెను. ఇట్టిస్థితిలో మహాత్ముని పేనుకటి ముసాయిదాయందలి వాక్యమును పట్టుకొని ఆంగ్ల-అమెరికను పత్రికలు చిందులు త్రొక్కుటకంటె హాస్యాస్పద ముండదు. ఈపత్రికలు ప్రోత్సహించుచుండు నిర్బంధవిధానమువలన, నీ దేశమున జాతీయోద్యమమును తాత్కాలికముగ సణగగొట్టగల్గినను, తుదకీయమృత్పిండి అగ్నిపర్వతమువలె బ్రద్దలు గాక తప్పదు. మిత్రదేశములు పెట్టి సంఘర్షణలు అధికము గావలెననియే శత్రుదేశము లాశించుచున్నారు. అమెరికను బ్రిటనులు, భారతదేశమునై నిపుణ మాగించుచున్న ప్రచారమువలన శత్రులు ఆశలనే సఫలపరచుచున్నవి.

డాన్‌నదీ వలయములో ఎడతెగని యుద్ధము

సాల్స్కా-వద్ద రష్యనుసేనలు వెనుకకుపోవుట

ఒక జర్మనుటాంకుదళము రష్యనులచే అరికట్టబడెను

కాకససుకు ఇందువల్ల ప్రమాదము హెచ్చుగానే యున్నది

3 వేల చదరపుమైళ్లప్రదేశములో బ్రహ్మాండమైన పోరాటం

స్టాలినోగ్రాడు నుంచి దక్షిణమునకున్న క్రాస్నోడారునరకు పోవుదారులు మార్గముమీద సాల్స్కా అనుపట్టణము కలదు. అచటనుండి రష్యనుసేనలు వెనుకకు ఇంకను వెడలిపోవుచున్నవని వార్తలు వచ్చినవి. ఇచ్చటనే అత్యంత తీవ్రమగుయుద్ధము సాగుచున్నది.

మాస్కో, ఆగస్టు 4:— మాటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

డాన్‌నది రాస్టోవుకు ఎగువను సింలియాంస్కయానద్ద వంపుతిరుగుచున్నది. అచట నుండి స్టాలినోగ్రాడుకు చాలా దగ్గరదోవ కలదు. డాన్‌నదివంపు తిరిగిన యీ మైదాన ప్రదేశం రమారమి 3 వేల చదరపుమైళ్ల ప్రాంతమైయున్నది. ఇచటి మైదాన భూములు సోపానములవలె యెక్కుచుండును, దిగుచుండును. యిచటనే ఇప్పుడు యుద్ధ మతిఘోరముగా జరుగుచున్నది. ఇచటనే జర్మను టాంకుదళములు విశేషముగా చేర్పబడియున్నవి. ఉభయపక్షముల సేనలును చాలా మొండిపట్టుదలతో పోరాడుచున్నవి. అనేకచోట్ల అనేకపోరాటములు సహస్రముఖములుగా జరుగుచున్నవి. ఒకచోట ఒక ఇటాలియను పటాలము ముందుకు త్రోసికొనివచ్చెను. కాని, 2 వేలమంది ఇటాలియనుసైనికు లసువు హతులైరి.

ఒక పెద్దజర్మను టాంకుదళము రష్యను సేనను ఛేదించుకొని ముందుకువచ్చెను. కాని ముందుకు త్రోసికొనివచ్చిన యీ జర్మను టాంకుదళము రష్యనులచే నలువైపులనుండి చుట్టడింపబడి అరికట్టబడెను.

క్లెస్కయావద్ద యుద్ధం

క్లెస్కయానద్ద జరుగుచున్న యీ ఘోరయుద్ధము నరమ్యను సేనలు చతురశ్రమంగా నిలువబడినవి. వెనుకంజ వేయుట ఇక జరుగనేరదనే పట్టుదలతో రష్యనులు ఆ రీతిగా నిలువబడిరి. ఒక రష్యను డివిజను సేన గత కొలది దినములలో 17 పర్యాయములు జర్మను టాంకుదళములు దండెత్తిరాగా వెనుకకు తరిమివేయ గల్గెను. చాలామంది జర్మనులు యుద్ధఖైదీలుగా పట్టుకోబడిరి. మరొక రష్యను పారాషూట దళము 7 జర్మను టాంకులను నాశనము చేసెను. మరొక 16 జర్మను టాంకులు దారిలో త్రేలిన మందుగుండువల్ల ధ్వంసమైనవి. 6 గురు రష్యనుగార్డులు అతి సాహసముతో 60 మంది జర్మనులతో పోరాడి 35 మంది జర్మనులను నండి తప్పించుకొని తిరిగి తమ సేనలో చేరుకొనిరి.

డాన్‌నది వంపునద్ద రష్యనుసేన తన్ను తాను రక్షించుకొనుచు పిలైనచోట్ల శత్రువుపై దుముకుచున్నది. అందువల్ల యుద్ధఖైదీలుగా పట్టుకోబడిన జర్మనులసంఖ్య హెచ్చుచున్నది. నదినిదాటుటకు పిలైన కొద్దిచోట్ల రష్యనులు చాలాస్థిరంగా స్వస్థానములను కాపాడుకొనుచు శత్రువును ఎదిరించుచున్నారు.

తండ్రులు కుమారులుకూడా యుద్ధరంగానికి వస్తున్నారు

డాన్‌నదీ ప్రాంతాలలోను వాల్గానదీ ప్రాంతాలలోను నివసించుచున్న కొస్సాకు జాతి రష్యనులు చాలాగొప్పవీరులు. వీరిలో ముసలివాండ్లయిన తండ్రులుకూడా తమ కుమారులతోకలిసి గుర్రాలెక్కి యుద్ధరంగమునకు వచ్చుచున్నారు. గత ఆయిరోపా సంగ్రామంలో పోరాడియుండిన కొస్సాకుల గుర్రపుదళ మొకటి నేడు తిరిగి యుద్ధరంగములో తయారైనది.

సాల్స్కావద్ద కాకససుకు ప్రమాదం

సాల్స్కాప్రాంతంవద్దనున్న రష్యను సేనలు మరికొన్ని వెనుకకు మరలినవి. కాని, అచటి రష్యను బలమును జర్మను లింకను జయించలేదు. ఏమైనను కాకససుకు కలిగిన ప్రమాదము తొలగిపోలేదు.

జర్మనులు చాలా తెగువచేసి పోరాడుచున్నారు. ఎంతమంది జర్మను సైనికులు నాశనమైనను సరే అన్నట్లుగా పోరాడుచున్నారు. ఎక్కువ మారణోపాయములను ప్రయోగించుచున్నారు.

వారోనెజ్ వద్ద జర్మనులు తమసైనికులను నిర్బంధించుట

వారోనెజ్‌వద్ద నదిని దాటుటకై 10 దినములు పోరాటము జరిగెను. ముందుగా రుమేనియాసేనలు వాటి వెనుక హంగేరియా సేనలు, వాటి వెనుక జర్మన్ సైనికులు పోవుచుండెను. ముందు నడచుచున్న సైనికు లెవరైనను రష్యంతజ్ఞంకు చున్నట్లయితే, అట్టివారిని వెనుకనుంచి తుపాకులతో కాల్చి చంపవేయ వలసినదిగా జర్మను సైనికాధికారులు ఉత్తరువుచేసిరి.

యుద్ధము హోరాహోరిగా నున్నది

డాన్‌నది వంపువద్ద ఆనదిని దాటుటకు పిలైన అనేక రేవులవద్ద జర్మనులు పెద్ద టాంకుదళములతో ముందుకు దండెత్తివచ్చుచున్నారు. ఈప్రాంతవాసులగు కొస్సాకు జాతి రష్యనులు తమ సొంత రాష్ట్రమును రక్షించుటకై అద్భుత వీరావేశముతో పోరాడుచున్నారు. కొన్ని చోట్ల కొన్ని గ్రామాలు నేడు జర్మనుల వశమగుటయును తిరిగి మరునాడు రష్యనులవశమగుటయును యీరీతిగా అనేక పర్యాయములు ఒకరివశములోనుండి యింకొకరి వశమగుచున్నవి. యుద్ధము ఉయ్యాలఊగినట్లుగా సాగుచున్నది.

ఇచటి గోదుమ పొలములలోని పంట కోతకొనివేయబడెను.

మొత్తంమీద నిన్నటివరకు జర్మనులు ఎక్కువగా ముందుకుసాగిన దేమియు లేదు.

సాల్స్కా రంగం

సాల్స్కా రంగంలో యుద్ధ మింకను మరింత దారుణంగా జరుగుచున్నది. ఇచటి యుద్ధపరిస్థితి రష్యనులకు చాలా ప్రమాదకరంగా ఉన్నది.

అరికట్టబడిన ఒక జర్మనుటాంకు దళం

డాన్‌పంపు తిరిగేచోట ఒకప్రదేశమందు జర్మను టాంకుదళము ముందుకు చొచ్చుకొనిరాగా రష్యనులు నలువైపుల దానిని చుట్టడించి అరికట్టిరి. యీ విధంగా అరికట్టబడిన జర్మను టాంకుదళమునకు వెనుకనున్న జర్మనుసైన్యంతో సంబంధం లేనిపోవుటవల్ల సామగ్రులు సప్లయిలు వచ్చుటలేదు. కనుక జర్మను విమానాలు పైనుండి పెట్రోలును ఆహారసామగ్రులను పడవేసి అందజేయుటకు ప్రయత్నించుచున్నవి. ఈ జర్మను విమానాలతో రష్యను విమానాలు సమారాడుచూ పోరాడుచున్నవి.

క్లెస్కయా రంగము

క్లెస్కయా రంగములో రష్యనులు ప్రతి అంగుళమాత్ర ప్రదేశానికిన్ని పట్టుబిగిసక ఎదిరించి మొండిగాపోరాడుచున్నారు. అనేకచోట్ల జర్మనులు వెనుకకుతరిమివేయబడిరి ఏ రస్తాలమీదుగా జర్మనులు తమ మందుగుండు సామగ్రులను తెచ్చుకొనుచున్నారో ఆ రస్తాలనుండి జర్మనులు వెనుకకు తరిమివేయబడిరి. ఆ రస్తాలు ధ్వంసం చేయబడెను. డాన్‌నదిని దాటుటకు, జర్మనుసేనలు విశ్వప్రయత్నము చేయుచున్నవి. అనేకకోట్ల జర్మనులు డాన్‌నదిని దాటుచుండగా రష్యనులు భల్లూకపు పట్టుతో వారిని వెనుకకు తరిమివేయుచున్నారు. అక్కడక్కడ నదినిదాటి యీవలి యొడ్డునకు చేరిన జర్మను సైనిక సమూహములను రష్యనులు రూపుమాపుచున్నారు.

క్లెస్కయా రంగంలో మాత్రమేగాక పిరిసిహాస్కయా వద్దను ఇలయాగ్లీనాసద్దను కుర్చవస్కయా వద్దను ఆగస్టు 4 తేదిని రష్యనుసేనలు తీవ్రంగా పోరాడుచున్నవి.

స్టాలినోగ్రాడు క్రాస్నోడారు రైలు మార్గంమీదనున్న సాల్స్కా-పట్టణమునకు 50 మైళ్లు వైర్యతిగా ఇలయాగ్లీనా కలదు.

శ్రీ విశ్వనాథదాసుగారు

మూడుమాసములు శిక్ష

ఇండియా డిఫెన్సుచట్టంక్రింద చర్య

కటక్, ఆగస్టు 5:— ఒరిస్సా మాజీప్రధాని ఆస్కాలో నాసంగిన ఉపన్యాసమునకు గాను రసలుకొండ సబ్ డివిజనల మేజస్ట్రేటుగారు ఇండియా డిఫెన్సుచట్టం 38 (5) సెక్షనుక్రింద మూడు మాసములు శిక్ష విధించిరి:

దాసుగారికి "ఏ" క్లాసు నిచ్చిరి.

కోర్టులో తీర్పు చెప్పినప్పుడు కాంగ్రెసు వర్కర్లు యెందరో ఉండిరి. ఒరిస్సా అసెంబ్లీ సభ్యులును ఉండిరి.

ఇండియా దొరతనమువారు తొందరపడగూడదు

న్యూసు క్రానికలు పత్రిక

లండను, ఆగస్టు 5:— గాంధిమహాత్ముని చిత్తు తీర్మానమును గురించి న్యూసు క్రానికలుపత్రిక యీలాగు వ్రాసింది.

ఈతీర్మానమును చదువుటవల్ల గత 4 నెలలలోను దొరతనమువారికిన్ని కాంగ్రెసు వారికిన్ని వివాదము మిక్కిలి అధికమైనట్లు స్పష్టముగా తెలుస్తూవున్నది. ఇండియాలో మహోపద్రవముకలుగ గలదనికూడా ఈతీర్మానము సూచిస్తున్నది. ఇండియాలో దొరతనమువా రిపుడు తొందరపడి కాంగ్రెసు వారిమీద చర్యజరపగూడదు.

గాంధిగారిని శంకించుటకు వీలులేదు

న్యూయార్కు టైమ్సు పత్రిక అభిప్రాయము

న్యూయార్కు, ఆగస్టు 5:— ఇండియా ప్రభుత్వంవారు ప్రకటించిన కాంగ్రెసు కార్యసంఘ తీర్మానమును గురించి న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాసినది:—

"తమ చిత్తు తీర్మానంలో గాంధిగారు అపార్థమునకు వీలగు మాటలను ఉపయోగించిరి. ఇటువంటి మాటలు యేరాజకీయవేత్తయు యింతవరకు ఉపయోగించియుండలేదు. జపానువారికి లొంగిపోవలెనని చిత్తు తీర్మానములో యెక్కడను లేదు. ఇండియా ప్రభుత్వంవారు సాక్ష్యముకొఱకు ప్రకటించిన వివరములలో ఎచ్చటను గాంధిగారిపై తప్పుపెట్టుటకు వీలు కనుపించదు. సైతికముగా వారిని ఒక్కమాట అనుటకు వీలులేదుగాని స్థితిగతులను వారర్థముచేసికొనవాలకపోయిరని విదితమగుచున్నది. చిత్తుతీర్మానముపై కెక్రూగారు చేసిన విమర్శలను చూచినచో జపానుసేన ఇండియాలో ప్రవేశించుటవల్ల కలుగు ఫలితములను, బ్రిటిషువారికి ప్రతికూలమగు ఉద్యోగమును లేవనెత్తినచో, జపానువారిని ఇండియాకు రాకుండ మిత్రమండలి చేయుచున్న ప్రయత్నములకు భంగములు కలుగునను సంగతిని వారు గుర్తించి గొప్పవిషయగ్రహణ సామర్థ్యమును కనబరచిరని చెప్పవచ్చును."

ప్రభుత్వమువారి యెత్తు యెదురుతిరుగుట

(మా ప్రత్యేకవిలేఖరి)

బొంబాయి, ఆగస్టు 5:— బొంబాయినుంచి మా ప్రత్యేక విలేఖరి నేడీలాగు తంతివార్తను పంపాడు.

బొంబాయిలో భారత కాంగ్రెసుసంఘ సభ యెల్లుండి ప్రారంభమవుతుంది గనుక పెనుక అలహాబాదులో జరిగిన యీ సంఘ సభ నిమిత్తం గాంధిమహాత్ముడు వ్రాసి పంపిన చిత్తుతీర్మానమును తా మిప్పుడు ప్రకటించిన యెడల కాంగ్రెసు పట్ల ప్రజలకు విముఖతకలుగుతుందనే ఆశతో యిండియా దొరతనమువా రిప్పుడీ తీర్మానమును ప్రకటించారు. ఇది కాంగ్రెసుకు ప్రతికూలముగా ప్రచారం చేయుటలో చాలా మంచిపద్ధతి అని వారనుకున్నారు ఇది వారికే యెదురుతిరిగింది. కొన్ని ఆంగ్లో యిండియనుపత్రికల సంపాదకులకున్ను ప్రభుత్వమును బలపరచేవారికి మరికొందరికిన్ని తప్ప తక్కినవారి కెవరికీ యిది నమ్మకము కలిగించలేదు. దీనిని ఇండియా గాంధిమహాత్ముడున్ను, నెహ్రూగారున్ను వెంటనే ప్రకటనలను చేయుటవలన ప్రభుత్వమువారి నిజమైన వుద్దేశము బాగుగా బట్టబయలైనది. కాంగ్రెసువాదులతో సంబంధములేనివారుకూడా దొరతనమువారి చర్యను పూర్తిగా నిరసిస్తున్నారు.

"ఈతీర్మానముగల పత్రమును కాంగ్రెసువారు ప్రకటించలేదు. దొరతనమువారి వుద్దేశములు దీనిని తీసుకొని పోయారు. దీనిని దొరతనమువారు దుర్వినియోగము చేశారు. దీనివల్ల రమకు అధికమైన అనుకూలము కలుగుతుందని వారాశపడ్డారు. గాని యిది పూర్తిగా విఫలమయింది" అని కాంగ్రెసు ప్రధాన నాయకులలో వకరు చెప్పారు.

హెడ్ ఆఫీసు: తిణుపు పి॥ గోదావరి.

నోటీసు

బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపితము.)

సామాను, పార్సిల్సు రవాణాల తగ్గింపు

బి. యన్. రైల్వేలోని స్టేషన్లలో సామాను, పార్సిల్సు బుక్కింగులకు, దిగువ నియమములు వెంటనే అమలుపర్చబడును. ఈ నియమములు, మిలిటరీ, అత్యవసరమగు ప్రభుత్వసరకులకు వర్తించవు.

1. సామాను:

(a) ప్రయాణీకునియొక్క దుస్తులు, ఆతనికి అవసరమగు అన్నిరకములగు సామానులు లగేజిగా పరిగణింపబడును. ఈ రకమునకుచెందని యితరవస్తువులు సామానుగా బుక్ చేయబడవు.

(b) ఒక్కొక్క ప్రయాణీకునకు సామాను టిక్కెట్లయొక్క తరగతులనుబట్టి దిగువ తెల్పిన గరిష్టప్రమాణమును మించగూడదు.

తరగతి.	ఒక్కొక్కటిక్కెట్టుతో అనుమతింపబడు సామాను యొక్క గరిష్టప్రమాణం.
1-వ తరగతి	6 మణుగులు
2-వ ,,	4 ,,
ఇంటరు ,,	3 ,,
3-వ ,,	2½ ,,

(c) గరిష్టతూకమునందు యిదివరకు ఉచితముగా వదలివేయునది కూడ చేర్చబడును. అంతేగాక యిదివరలో తూకము వేయకుండా ఉచితముగా వదలివేయబడుచున్న, కరుపుచుట్ట, టిఫిన్ బుట్టలు, చిన్న బిస్కెట్టెలు, చేతిదండములు లేక ఎటాచీకేసులు, చేతికర్రలు, గొడుగులు, తినుబండారములు, ఆహారపదార్థములు కూడ గరిష్టతూకమునందు చేర్చబడును.

(d) (i) అందువల్ల ప్రయాణీకులు తీసుకొనిపోవు సామానులోని అన్ని అయిటములు తూచబడును. ఉచితముగా వదలివేయుదానికంటె యెక్కువ తూకముండినచో, ఆ యెక్కువతూకమునకు చార్జీ చేయబడును.

(ii) మొత్తము తూకము గరిష్టప్రమాణముకన్న యెక్కువ యుండిన, తూకము లగ్గించువరకు బుక్ చేసుకొనబడదు.

2. పార్సిల్సు:

(a) ప్యాసింజరు ట్రెయినులో, రెండు మణుగులకు యెక్కువ తూగు ప్యాకేజీలేవియు బుక్కింగునకు అనుమతింపబడవు.

(b) ప్యాసింజరు ట్రెయినులో ఖాళీ పీపాలు, డ్రమ్ములు, పెట్రోలుడబ్బాలు, గ్యాస్ సిలెండర్లు, చెక్కలలో బిగించబడిన పైకిళ్లు, గడ్డలు, తోపుడుబళ్లు, బుక్కింగునకు అనుమతింపబడదు.

(c) తూకముప్రకారము చార్జీ చేయబడు స్థూలమైన సామానులు ప్యాసింజరు ట్రెయినులో బుక్కింగునకు అనుమతింపబడవు.

(d) కనీస పైరకు పార్సిలు రూపమున దినమునకు 10 కనీస పైనుమొంటులు కన్న యెక్కువ బుక్కింగునకు అంగీకరింపబడవు.

(e) ప్రతి కనీస పైన్ మొంటులోను పది ప్యాకేజీలకన్న ఎక్కువ యుండగూడదు.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మానేజరు.

మాలమహాలక్ష్మి

సనాపేహము, మేహపొడులు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు, కెలోయిడ్ వాటిని ఖండించును. 20 తులా డబ్బి 1/4 వి. పి. 0-7-0 పి. ఇ. ఎ. అండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, కెల్లూరుజిల్లా. No. 5.

బ్రిటిషు యుద్ధమంత్రివర్గంలో భారతదేశ ప్రతినిధి

ఇండియామంత్రికి లోబడి యుండనక్కరలేదు

సర్ ఎ. ఆర్. రామస్వామి మొదలియారు గారి వివరణ

క్రొత్తఢిల్లీ, ఆగస్టు 2:—

బ్రిటిషు యుద్ధమంత్రివర్గంలో ఇండియా ప్రభుత్వప్రతినిధిగా పనిచేయుటకు లండనుకు పోవుచున్న సర్ ఎ. ఆర్. రామస్వామి మొదలియార్ గారు తమ క్రొత్తహోదాను గురించి పత్రికా విలేఖరుల సమావేశములో ఇట్లు చెప్పిరి:—

"ఇదివరకు యుద్ధంలో ఇండియా ప్రతినిధి బ్రిటిషు యుద్ధమంత్రివర్గంలో, ఇండియా మంత్రికి సలహాదారుగా నుండెను. ఇప్పుడా పదవిగా నుండవలసిన పని లేదు. ఇండియా ప్రభుత్వప్రతినిధి గా స్వతంత్రముగా వ్యవహరింపవచ్చును. ఇండియాప్రభుత్వం వారే నైనా అభిప్రాయము వారికు తెలియ చేసి దానిని బ్రిటిషు యుద్ధమంత్రులకు తెలుపవలెనుచో అట్లు చేసెదను. లేకున్నచో ఇండియా ప్రభుత్వ సభ్యుడుగా మాదేశ్లు పని చేసి గణించిన అనుభవమునుబట్టి ముఖ్యసమస్యల విషయమున బ్రిటిషు యుద్ధమంత్రివర్గ సభలో సొంతంగా నేనే అభిప్రాయమును వెల్లడింతును. కాని పిలైనంతవరకు ప్రతి సందర్భములోను ఇండియాప్రభుత్వంవారితో మొదట సంప్రతించుటకు ప్రయత్నింతును.

ఇండియామంత్రి అభిప్రాయముకన్న నే నెప్పుడు భిన్నముగా పలుకుచుందునని దీనిని బట్టి అనుకొనరాదు. బ్రిటిషు మంత్రివర్గములో సంస్థానప్రతినిధిగా నుండు జాంసాహెబ్ గారితో నేను ఏకీభవించననియు అర్థము చేసికొనరాదు. సంస్థానములతరపున ఒకరును, ఇండియా ప్రభుత్వంవారి తరపున ఒకరును భారతదేశమునకు ఇరువురు ప్రతినిధు లుండవలసిన అవసరము భారతదేశము యొక్క ప్రత్యేకపరిస్థితులవల్ల ఏర్పడినది. శాసనియామకంలో ఇండియా మంత్రికి ఏమియు పాలు లేదు.

సిబ్బంది

లండనులో నా క్రింద పనిచేయుటకు కావలసిన ఉద్యోగులను లండనులోనే ఏర్పరచుదను. ఇండియానుండి తీసికొనిపోను.

యుద్ధము ముగింపును గురించికూడా చర్చించవచ్చును

యుద్ధముగా సాగించు విషయమును గురించి మాత్రమేకాక యుద్ధము ముగించుటను గురించికూడ బ్రిటిషు యుద్ధమంత్రివర్గము చర్చించవచ్చును. యుద్ధతంత్రమును గురించి ముఖ్యముగా చర్చ జరుగును. బ్రిటిషు మంత్రులలో కొందరు యుద్ధమంత్రివర్గముగా ఏర్పడినది, బ్రిటిషు సామ్రాజ్యములో ప్రతి దేశముయొక్క అభిప్రాయమును కనుగొనుటకు మిత్తమే.

చైనాయుద్ధం:

జపానీయ సేనలు నిలువరింపబడుట

వెంచోవద్ద చైనీయుల ప్రతిఘటన

చుంకింగు, ఆగస్టు 2:—

గోకియాంగ్ నదికి దక్షిణపైపు వెంచోకు 30 మైళ్ల దక్షిణంగా దిగిన జపానీయసేనలను చైనీయులు ఇషాన్చెన్ కింగ్ చెన్వీ ప్రదేశాలందు నిలువరించినట్లు చైనీయ ప్రకటన తెలుపుచున్నది.

జూలై 27 వ తేదీని తూర్పు చెకియాంగులో చింగ్హాకు తూర్పుగా గుట్టలలో శత్రువును చైనీయులు హతమార్చిరి. హాంకోకును నిన్యాంగుకును మధ్య రైల్వేల బాటలను వంతెనలను చైనీయులు క్రమముగా నాశనంచేస్తున్నారు. పుకియాన్ కోస్తా ఆవల జపానీయవిమానాలు యుద్ధనావలు చురుకుగా వ్యవహరిస్తున్నవి.

చైనీయుల నౌకావైమానిక చర్యలు

బొంబాయి, ఆగస్టు 2:—

కొన్నాళ్లుగా ఫుకియాన్ రాష్ట్రమున మిన్నది ముఖద్వారప్రాంతమందు చైనీయులు నౌకావైమానిక సమష్టిచర్యలు సాగించినట్లు చుంకింగునుండి వార్త వస్తున్నది.

జూలై 31 వ తేదీ ఉదయమున వెంగ్ చెన్ పట్టణంపై నొక జపానువిమానం రెండు మారులు కన్పించెను. శత్రువిమానం ఉత్తరవైపునుండి ఏకకాలమున 30 రౌండ్లు గుండ్లను పట్టణంలోకి కాల్చెను. శనివారం ఉదయమున ఒంటరి జపానువిమానము యీ ప్రదేశమును బాంబుచేసెను.

ఈజిప్టులో ప్రస్తుతము యుద్ధము లేదు

బలము సమకూర్చుకొనుటకు ఉభయ పక్షముల సన్నాహాలు

శత్రు సప్లయి నావలపై బాంబులు

కైరో, ఆగస్టు 2:—

నేడు వెలువడిన బ్రిటిషు ప్రకటనలో ఇట్లు కలదు:—

"అలామీన్ ప్రాంతములో అన్ని భాగములలోను కొలదిపాటి గస్తీసైనికదళములు సంరంభించెను. అంతకు తప్ప నేలమీద యుద్ధము జరగలేదు. ఇచ్చట నున్న శత్రుసైనిక స్థావరములపై బ్రిటిషువిమానముల బాంబులువేసినవి."

బలము సమకూర్చుకొను సన్నాహములు

టోబ్రూకు మెర్సామ్ట్రూ రేవులకు జర్మనులు సేనలను సప్లయిలను చేర్చుటకు విశేషమగు ప్రయత్నములుచేయుచున్నారు. అచ్చటినుండి ఈజిప్టుకు వాటిని మార్చుట సులభము. ఈరేవులమీద బ్రిటిషు అమెరికను విమానములు నిరంతరము దాడులుగా వింటివిధ్వంసము నెరపుచున్నను జర్మనులు పిలైనంతవరకు ఇచ్చట సప్లయిలను కొనివచ్చి కేంద్రీకరించుచునే యున్నారు. పైలటనదీ ప్రాంతమునకు పోనీయకుండ జర్మనులను అడ్డుచున్న అలామీన్ ప్రాంతములో బ్రిటిషువారి బలము ఇదివరకుకన్న చాలా ఎక్కువైనదనుటలో సందేహము లేదు. బలీయమగు రక్షణసన్నాహము చేయుటలో తృప్తిపడక ఇచ్చటినుండి పురోగమనము సాగించుటకు కూడ బ్రిటిషువారు తగిన ఏర్పాటు చేయుచున్నారు. పెద్దయుద్ధము బ్రిటిషువారు ప్రారంభింతురా, జర్మనులు ప్రారంభింతురా అనుసంగతి ఇప్పుడూహించిచెప్పుట సాధ్యము కాదు. రానున్నవారములలో దానియంతట అదియే తెలియగలదు.

బ్రిటిషువిమాన సంరంభము

మధ్యప్రాచ్య బ్రిటిషు విమాన దళాధికారులు చేసిన ప్రకటనలో ఈక్రింది సంగతులున్నవి:—

అలామీన్ ప్రాంత మధ్యభాగమున జర్మను సేనల కేంద్రస్థానము చోటుపైనను, ఇతర బ్రిటిషుసైనిక స్థావరములమీదను, టాంకుశకటముల సమూహములపైనను బ్రిటిషువైమానికుల బాంబులు కురితప్పకుండ పడినవి. 10 టాంకులను రెండువందల సప్లయిశకటములను ఒక్క బ్రిటిషు విమానసమూహము నాశనము గావించెను. శత్రువుల మందుగుండ్లనిలవలు కొన్ని పేలిపోయినవి.

ఈజిప్టుకోస్తామీదుగా అలామీనరంగమునకు సప్లయిలు తీసికొనిపోవుచున్న జర్మను బోట్లలో ఒకటి నీట గలసినది. మరికొన్నిటికి బాగా దెబ్బ తగిలెను. జెర్మాను ఉత్తరమున ఒక వర్తకనావ రెండు సూటిదెబ్బలు తిని క్రమముగా ముణిగిపోయినది."

ఈజిప్టులో పనిచేయుచున్న వైమానికులలో నూటికి 70 మంది బ్రిటిషువారు. విమానములలో సగమువంతు బ్రిటిషువారివి.

తిరువాన్కూరు కొత్త దివాను

శ్రీ జి. పరమేశ్వరన్ పిళ్లగారు నియమింపబడిరి

తిరువనంతపురం, ఆగస్టు 3:

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారి వారసుడుగా ఉదయమున దివాను ఉద్యోగము మానుకొన్నందున తిరిగి వారు వచ్చువరకు వారికి బదులు రాజ్యసేవాప్రవీణ జి. పరమేశ్వరన్ పిళ్లగారు దివానుగా నియమింపబడిరి.

శ్రీ కే. కుంజన్ పిళ్లగారు ప్రభుత్వ సీనియరు సెక్రెటరీ ప్రధానకార్యదర్శిగా తాత్కాలికముగా పని చూచెదరు. ఈ నియామకములు యీదినం ఉదయమునుండి అమలులో వచ్చును.

నెల్లూరు పబ్లికు ప్రాసిక్యూటరు

నెల్లూరు, ఆగస్టు 1:—

నెల్లూరుజిల్లా సెషన్సు వార్ ఫ్రంట్ అర్డనెజరుగా శ్రీ పానికొమ్ము మాలకొండారెడ్డిగారు నియమించబడిరి. వీరు నేడు చార్జి తీసుకొనిరి.

గవర్నమెంటు వకీలుగా శ్రీ మామిడిపూడి రామకృష్ణయ్యగారిని నియమించిరి. వీరు నేడు చార్జి తీసుకొనిరి.

టి. ప్రకాశంగారు

మదరాసు, ఆగస్టు 2:—

టి. ప్రకాశంగారు 5 వ తేదీని బొంబాయి ఎక్స్‌ప్రెసులో మదరాసునుండి బొంబాయి కాంగ్రెసు సంఘ సభకు పోయెదరు.

అమెరికా కార్మికులు-భారతస్వాతంత్ర్యం

వి. వి. గిరిగారి ప్రశంస

మద్రాసు, ఆగస్టు 2:—

అమెరికాలోని పారిశ్రామిక జాతీయ మండలివారును, వర్తకసాంకేతికసంఘమువారును కాంగ్రెసు నిర్ణయముయెడల అభిమానము చూపుచు ఇటీవల తీర్మానము చేసియుండెను. ఆ విషయమయి మీ అభిప్రాయమేమిటని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి, మాజీ మద్రాసు మంత్రియును, అఖిలభారత కార్మిక మహాసభ ప్రెసిడెంటును అగు వి. వి. గిరిగారిని ప్రశ్నింపగా వారిట్లు చెప్పిరి:—

అమెరికాలోని పారిశ్రామికసంఘమును, వ్యాపారవాణిజ్యసంఘమును చేసిన తీర్మానము వారు చాలా సంతోషదాయకముగా నున్నది శత్రువు నెదిరించుటకు మిత్రమై భారతదేశములోని ప్రజాశక్తిని కేంద్రీకరింపగల్గుటకై భారతదేశములోని వివిధ పక్షముల ప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వమును తాత్కాలికంగా వెంటనే ఏర్పాటుచేయుట అవసరమని వారుకూడా ఆమోదించిరి అటువంటి ఏర్పాటును ఇండియాలో చేయవలసినదిగా ఇంగ్లాండులోని బ్రిటిషుప్రభుత్వమును అమెరికా ప్రభుత్వం హెచ్చరింపవలసినదిగా ఆ తీర్మానములో చెప్పబడెను. అమెరికాలోని కార్మికమహాసభవారుకూడా ఆ తీర్మానమును బలపరచి తమ తీర్మానమునకు సుముఖముగా అమెరికాలోను, ప్రపంచమంతటను ప్రజాభిప్రాయమును పురికొల్పవలెను.

చైనాలోను, రష్యాలోనుగల కార్మిక మహాసంఘములుకూడా, బ్రిటిషు కార్మిక ప్రపంచమునున్నూ, బ్రిటిషు ప్రభుత్వమునున్నూ, హెచ్చరించవలెనని కోరుచున్నాను. ప్రపంచమంతటను ప్రజాస్వాతంత్ర్యమును రక్షించుటకు భారతీయులు బాధ్యతవహించి పోరాడగల్గుటకై వివిధపక్ష ప్రతినిధినర్గంగల భారతజాతీయ ప్రభుత్వానర్గమును బ్రిటిషువారు వెంటనే తాత్కాలికపు ఏర్పాటుగా చేయవలెనని బ్రిటిషువారిని హెచ్చరించవలెను.

భారతీయ కార్మికుల సంగతి వారు రెండు పుష్కరములనుండియు తెలియుదు భారతదేశముయొక్క ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యమును సాధించుటకు వారు ఎటువంటి త్యాగమునైనను చేయుటకు సంసిద్ధులు.

ప్రస్తుతం దేశంలోఉన్న విదేశీయ పరిపాలనతో భారతీయ కార్మికులు తృప్తిజెందియున్నారని కొందరు ప్రచారం చేయుచున్నారు. భారతజాతి సంపూర్ణ స్వాతంత్ర్యమును వెంటనే యివ్వవలసినదని కోరుటకు తరుణము వచ్చినదని నా అభిప్రాయము.

ప్రజల ప్రాతిపదిక హక్కు స్వాతంత్ర్యములను కాపాడుటకు భారతీయ కార్మికులును, ప్రపంచంలోని కార్మిక సంఘములన్నియు యేకమై నిలబడవలెను.

యుగసంధి వచ్చినది. ఈ మార్పు జరిగే సమయంలో ఇండియా గవర్నమెంటున్ను, ఇంగ్లాండు గవర్నమెంటున్ను తమ బాధ్యతలను గ్రహించునట్లుగా భారతీయ కార్మికులు తమ ధర్మమును తాము నిర్వర్తించవలెను.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, ఆగస్టు 3:—

రావుసాహెబు సి. డి. సుబ్రహ్మణ్యం చెట్టిగారు, దత్తమండలముల కాలేజీ ప్రిన్సిపాలు 2 నెలలు సెలవొసంగబడిరి.

ఎ. జి. ఎస్. బార్లీగారు, బిల్డింగ్సు ఎ. ఆర్. పి. చీఫ్ ఇంజనీరుగారు, పింఛనీకి ముందు 3 నెలల 21 దినం సెలవొసంగబడిరి. సారిస్థానే ఇ. చాబీగారు నియమింపబడిరి.

మదరాసులో ఇండ్ల పన్ను

1942-43 సం॥ మొదటి అర్ధ సంవత్సరం ఇండ్లపన్ను విషయమున నూటికి 25 వంతును తగ్గించవచ్చునని మదరాసు ప్రభుత్వంవారు కార్పొరేషనువారికి తెలియజేసిరి. కాని ప్రతి యింటి విషయమున విచారించి ఖాళీగాయున్నట్లు రుజువయినపుడే తగ్గించవలెననియు, డిమాండు నోటీసులు మాత్రం పూర్తిపన్నుకే జారీ చేయాలనియు, సూచించినట్లు తెలియుచున్నది. ఇండ్ల యజమానులు శేషంతుపన్ను చెల్లించి, మిగిలినదాన్ని రద్దుచేయమని కోరుతో వచ్చును.

వంటలవృద్ధి

తిరుబడిధాన్యం పంటల యభివృద్ధియందు జిల్లా అధికారులు ఎక్కువ శ్రద్ధ వహించవలెనాయు, వ్యవసాయం వెటెన్యోకో ఆపరేటివు శాఖలు మాడుకలసి అన్యోన్య సహకారంతో పనిచేయునట్లు చూడవలెననియు జిల్లా కలక్టరులకు ప్రభుత్వంవారు ఉత్తరవు చేసిరి.

మద్రాసులో ఎం. ఎస్. ఆనేగారు

కాందిశీకుల శిబిరములను చూచుట

మద్రాసు, ఆగస్టు 3:—

రాజప్రతినిధి కార్యసంఘములో విదేశములలోని భారతీయులశాఖకు అధికారిగా వున్న ఎ. ఎస్. ఆనేగారు బొంబాయి మెయిలులో నేడు వుదయమున మదరాసువచ్చారు. ఈ ట్రెయిను నాలుగుగంటలు ఆలస్యముగా వచ్చింది. మేయరు చక్కరయ్యచెట్టి, సింహళములో యిండియా ప్రభుత్వము యేజెంటుగా వున్న టి. ఎస్. ఎస్. రాఘవనుగార్లున్నూ మద్రాసు ఎమిగ్రేషను శాఖకు చేరిన వుద్యోగులందరునున్నూ సెంట్రలు స్టేషనులో ఆనేగారికి స్వాగతమిచ్చారు.

ఆనేగారు తన ప్రత్యేకసాలూను (సైలుబండి) లో భోజనము చేశారు తరువాత చక్కరయ్యచెట్టిగారున్నూ ఆనేగారున్నూ మదరాసు నగరములో కాందిశీకుల శిబిరముల కన్నిటికి వెళ్లి వాటిలో చేయబడిన యేర్పాటుల నన్నిటిని చూశారు.

ఈవాళ మధ్యాహ్నం సెక్రటేరియటు కార్యాలయంలో చాలామంది అధికారులున్నూ, అనధికారులున్నూ సమావేశమవుతారు. కాందిశీకులకు సంబంధించిన అనేక విషయములను గురించి ఆనేగారు వారితో చర్చిస్తారు.

ఆనేగారివాళ సాయంకాలముననే మదరాసునుంచి నేలకు వెళతారు. అక్కడ మాజీ భారతకాంగ్రెసు మహాసభాధ్యక్షుడు సి. విజయరాఘవాచారిగారితో మాట్లాడుతారు.

ఆనేగారు యెల్లుండి మళ్లీ మదరాసు వస్తారు. ఆనాడురాత్రే వీరు దక్షిణాదిల్లాలకు వెళతారు. తిరుచునాపల్లి మధుర మండపం, రామేశ్వరం మొదలైన స్థలాలకు వెళతారు. ఈనెల 10 వ తేదీని ఆనేగారు మళ్లీ మదరాసువస్తారు. ఆనాడు రాత్రే బెజవాడ వెళతారు. వీరు వాల్తేరుకుకూడా వెళతారు. తరువాత ఢిల్లీ వెళతారు.

మద్రాసు హైకోర్టు మార్పు ఏర్పాటులు

నెల్లబరు 3 నుండి 15 వరకు సెలవు

మదరాసు, ఆగస్టు 3:—

హైకోర్టు కచేరీలు తిరిగి జార్జిటవునులో స్వంత భవనములకు మార్చుటకై, సెప్టెంబరు 2 వ తేదీ బుధవారంనుండి 15వ తేదీ మంగళవారంవరకు సెలవొసంగబడునని రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు. ఈ 6 రోజులనంతు అక్టోబరు 12 వ తేదీ రంజాను దినంబరు 21, 22, 23 తేదీ శెలవుదినములందును, ఎండకాలం శెలవులలో 2 రోజులును పనిచేయును. రంజానాడు తురకలకు సంబంధించిన కేసులు విచారింపబడవు. కాప్టం 4 నుండి 12 వరకు రిజిస్ట్రారు కచేరీ అర్జంటు పనులకొరకు పనిచేయును 4 నుండి 11 వరకు జడ్జీలు తమయిండ్లలో అర్జంటు కేసులు విచారింతురు.

సర్ సి. పి. రామస్వామయ్యరుగారు

మదరాసు, ఆగస్టు 3.—

సర్ సి. పి. రామస్వామయ్యరుగారు, ఇండియా ప్రభుత్వసభ్యులు ఛార్జీ పుచ్చుకొనుటకై నేడుదయం ఢిల్లీకిపోయిరి. న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ చంద్రశేఖరయ్యరు, అబ్దుర్ రహిమాను, తదితర ఉద్యోగులు మిత్రులు పలువురు వారిని స్టేషనువద్ద సాగనంపిరి. వారు 7 వ తేదీన ఢిల్లీలో పత్రికావిలేఖరులసభచేసి తాము చేయదలచిన పని గూర్చి తెలిపెదరనిరి.

మద్రాసు ఆంధ్ర కాంగ్రెసు సంఘము:-

ఈ సంఘ యాజమాన్యాన సౌందర్య మహాలులో రేపు సాయంత్రం 4 గంటలకు బహిరంగసభ జరుగును. శ్రీ. జి. యస్. ముత్తురంగ మొదల్యారు. టి. వెంగల్వరాయను, యం. వి. శర్మ, మోహన్లాలు మొదలగువారు ఉపన్యసించెదరు. శ్రీ. టి. ప్రకాశంపంతులు గారు అధ్యక్షత వహింతురు.

రాకపోకలు

ఎస్. సత్యమూర్తిగారు నేడుదయం బొంబాయికి పోయిరి. డా॥ ఆర్. ఆర్. దివాకరగారు, నేడుదయం బళ్లారినుండి వచ్చిరి.

నేడు బొంబాయి మెయిలు 4 గంటలు, కలకత్తా మెయిలు 2 గం. ఆలస్యంగావచ్చినవి.

మీకు ఆరోగ్యము, బలము, పటుత్వము వాల్టర్ బరీస్ కలవ చేయుదును.

ఇట్టి అపరిమిత ఆరోగ్యము కేవలము. భారతదేశమున లక్షలాది తమిళులకు వాల్టర్ బరీస్ కాంపౌండు యిచ్చినారు. వాల్టర్ బరీస్ కాంపౌండు చాలామందికి వారులో ఉన్నది ఆరోగ్యము, బలము, మరియు ఉత్సాహ మొదలగు లభింపజేయుచున్నది. శరీరమునకు అవసరమైన పదార్థములు మీకు ఎక్కువగా నున్నవి. ఇందు విటమిన్, మాల్టుసారము, లోహము, క్షారము మొదలగు ఆరోగ్యమునకు అవసరమగు పదార్థములు గలవు.

వాల్టర్ బరీస్ కాంపౌండు వేసికొనుటకు హానికరమైనది. పిల్లలు దీనిని వేసికొనుట కిష్టపడెదరు. దీని ఒక సీసాను కొనుడు. రెండు సైజులు.

8 ఔం 16 ఔం సీసాలు.

వాల్టర్ బరీస్ కాంపౌండు దేహదార్ఢ్యమునకు.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY LTD

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిసువ ఆంధ్రులకు దరఖాస్తులను పంపుడు:

యస్. వీ. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

సేలం.

"REMEMBER" Closing Date 7-8-42 (3 p. m.)

WIN *First Prize* Rs. 10,000 AND HELP



Sisters & Brothers in Distress

This is a facsimile of the official receipt. General conditions are stated at its back.

Also

Rs. 10,000.—CONSOLATION PRIZES

For ONE, TWO, THREE & FOUR ERROR ENTRIES

The Committee, as a Representative Body of the Government, Red Cross Society, Congress, Hindu Mahasabha & Muslim League nominees on special invitation shall Administer Relief Fund.

All correct solution will be declared on 10th August 1942 and all English Dailies requested to publish same.

The chain of prize competition may be continued till such time help is needed by refugees, evacuees, but persons, not wishing to enter competition, are respectfully requested to send Gift and Donations to:—

The National Committee for Protection of Refugees, Evacuees,
NEW DELHI.

HELP THE NOBLE CAUSE AND WIN HANDSOME PRIZES.
A RARE COMPETITION.

Pre-selected words are given. The word which is the best apt answer to the all correct solution should be written at the space provided in the entry form.

Cut and Post this or use Blank Paper

Competition No. 101 A — Closing Date 7-8-1942

ENTRY FORM

Clues	Selected Wosds	Solution
1. Worldly men often do conceal fear with this	Grip Grit	1
2. Greediness results often in	Loss Mess	2
3. Persons who care more for their this are uncomforting companions	Face Fare Fate	3
4. People often appear ridiculous when they this a lot ...	Fate Hate Rate	4
5. Mothers need no warning when a cross child needs it ..	Lap Nap	5
6. Parents never this more than necessary their children ...	Hamper Pamper	6
7. Angry Woman's criticism seldom this a bold man	Disturb Perturb	7
8. Few are able to hold their temper, face to face with ...	Dude Rude	8
9. Such woman's behaviour is embarrasing	Bad Mad	9

Pencil or incomplete entries are disqualified. The committee is not liable for lost, mislaid or delayed entries. A winning competitor can receive only one prize. Prize amount is liable to be more or less depending upon actual collection. General conditions published and all those which be enforced by the committee in this regard are binding on the competitor.

To

THE NATIONAL COMMITTEE FOR PROTECTION OF REFUGEES EVACUEES, NEW DELHI.

In entering this competition I agree to abide by the competition rules and all conditions in this regard and to accept committee's decision as final and legally binding.

Signature _____

& Address in full _____

ENTRY FEE Re. ONE Per Entry.

Remitted by M. O. or Postal order or as per official receipt No. _____

సామ్రాజ్య రథచక్రమునకు కట్టబడియున్న సంస్థానాధీశులు

కాలానుగుణ్యంగ తమ అధికారాలను ప్రజలపరం గావింపవలెను

సంస్థానాధీశులకు, జమీందారులకు వణిక్పుంగవులకు మహాత్ముని హితము

అహమదాబాదు, ఆగస్టు 2:—

నేటిదినం వెలువడిన హరిజన పత్రికలో మహాత్ము డిట్లు వ్రాయుచున్నాడు:—

ఇండియాలో సంస్థానాధిపతుల సంస్థను బ్రిటను దొరతనమువారే యేర్పరిచారని చెప్పవలెను. ఇది మిక్కిలి విచారకరమైన విషయము. అందువల్లనే సంస్థానాధిపతులను గురించి వ్రాయడానికి నాకొక విధమైన మనోదౌర్బల్యము కలుగుచున్నది. సంస్థానాధిపతులలో నాలామందితో నాకు పరిచయము మున్నది. వారిలో కొద్దిమందితో నాకు మిక్కిలి అధికమైన సంబంధముకూడా వున్నది. ఇండియాలో బ్రిటిషువారిపరిపాలన మేర్పడక పూర్వముకూడా యిండియాలో కొన్ని సంస్థానములున్నాయి. కాని అటుతరువాత యీసంస్థానములకధిపతులైన దొరతనవారికి అధికముగ సహాయము నొసగియే తమ ఆధిపత్యమును నిలుపుకోవలసిన స్థితి యేర్పడింది. ప్రస్తుతము యీ సంస్థానములకధిపతులు వున్నారందరు కూడా దొరతనము వారివల్ల నియమించబడినవారే. బ్రిటను దొరతనమువారు తుణీకములో వీరిని తొలగించగలరు.

దృఢచిత్తము మారవలెను

ఇప్పుడు సంస్థానాధిపతు లందరు బ్రిటిషు సామ్రాజ్య యంత్రములో తాము కూడా ముఖ్యములైన భాగములనే భావిస్తున్నారు. అందువల్ల తాము చాలా అసహాయస్థితిలో వున్నామని వీరనుకుంటున్నారు. వీరిలాగు భావించుట మానివేసి తాము భారతజాతిలో ముఖ్యములైన భాగములని భావించుటయే తామింత అసహాయ స్థితిలో వున్నామని వీరనుకోవలసిన అవసరముతొలగిపోతుంది. ప్రస్తుతస్థితిలో బ్రిటిషుసామ్రాజ్య యంత్రము భిన్నభిన్నమైన యెడల సంస్థానాధిపతులందరూ కూడా దానితోపాటు అంతరించిపోతారు గనుక వీరు భారతజాతిలో భాగములు కావలెను. భారతజాతి మీదనే ఆధారపడవలెను.

జాతియోద్యమంలో చేరితే ఆధిపత్యము తొలగిపోవచ్చును

బ్రిటను దేశీయుల సంకల్పమువల్లనైతేనేమి, వారి స్వాధీనములోలేని పరిస్థితుల ప్రబలశక్తివల్లనైతేనేమి సామ్రాజ్యమునడుస్తున్నది. ఇండియాదేశము యెల్లకాలము బానిసదేశముగానే వుండదు. సంస్థానాధిపతులు కాలానుగుణ్యముగా ముందుకు సాగిపోతారా? లేక యెల్లప్పుడు సామ్రాజ్య రథచక్రమునకు కట్టబడేవుంటారా? సంస్థానాధిపతులిప్పుడు అత్యధికమైన ధైర్యముతో జాతీయోద్యమములో చేరిన యెడల వీరి సంస్థానములలో వీరి ఆధిపత్యమును తొలగిపోవచ్చును. అందుకు వీరు సిద్ధముగా వుండవలెను. ఇంతటి గొప్పత్యాగమును చేయుటకు అత్యధికమైన ధైర్యసాహసములుండవలెను.

బాధ్యతాయుత పరిపాలనము

ఇంతటి గొప్పత్యాగమును చేయగలవారి సంఖ్య మిక్కిలి కొద్దిగానే వుంటుంది. గనక నే నింకొకపద్ధతిని సూచిస్తున్నాను. వీరు తమ సంస్థానములలో బాధ్యతాయుత పరిపాలనము నేర్పరచవలెను. అప్పుడు ప్రజలకందరికి వీరిపట్ల అధికమైన సద్భావము కలుగుతుంది. తమ కిప్పుడున్న నిరంకుశాధికారము శాశ్వతముగా వుండేదికాదని వీరు స్పష్టముగా తెలుసుకోవలెను. సంస్థానప్రజకు సంతృప్తికలిగేలాను వీరు ప్రభుత్వ విధానమును మార్చినయెడల ప్రజలు వీరి కధికముగా సహకారము చేస్తారు. ఆలాగు జరిగితే ఇపుడు వీరికున్న అధికారాలన్నీ తొలగిపోవు. ఇటుపైనికూడా చాలా అధికారాలు వీరికుంటాయి. సంస్థానాలలో ప్రజలు చాలావెనుకబడివున్నారుగనుక సంస్థానములలో ప్రజాపరిపాలనను కొనసాగించుటకు వీరిపు డున్నంగాలేరుఅని కొందరంటున్నారు. ఇదినిజమే అయినయెడల దీనికెవరు బాధ్యులు? దీనికి సంస్థానాధిపతులే బాధ్యులు. బ్రిటిషు ఇండియాలోవున్నప్రజలున్నూ సంస్థానాలలోవున్న ప్రజలున్నూ కూడా భారతీయులే సంస్థానాధిపతులు తమ నిరంకుశాధికారము నిప్పుడుకూడా వదలకపోతే వారికి సర్వనాశనము కలుగుతుంది. వారు ఉదారభావమును చూపితే వారికేవిధమైన నష్టము కలుగదు.

నిజమైన ట్రస్టీలుగా వుండవలెను

సంస్థానాలు అంతరించిపోవడము బాధిష్టము లేదు. తమ తమ సంస్థానములలోని ప్రజలందరికి సంస్థానాధిపతులు నిజమైన ట్రస్టీలుగా వుండవలెను. నాంకేవాస్తే ట్రస్టీలుగా వుండగూడదు. తమ నిరంకుశాధికారములనన్నిటిని వీరు మనఃపూర్వకముగా వదులుకోవలెను. ప్రజల స్వాతంత్ర్యము ఒక వ్యక్తిమీద యెన్నడు ఆధారపడివుండగూడదు. ఒకరు మిక్కిలి ప్రాచీనమైన ఉన్నత కుటుంబములో పుట్టినా కూడా అదినికి ప్రజలమీద నిరంకుశాధికార ముండగూడదు.

సొత్తులపై అధికారము

సంస్థానాధిపతి గాని గొప్ప జమీందారుడుగాని గొప్ప వర్తకుడుగాని తన స్వాధీనములోవున్నచరస్థిరాస్తులకన్నిటికి అవిస్వాధీనములైనా పూర్వార్జితములైనా కూడా వాటికన్నిటికి అతడొక్కడే యజమానిగా వుండగూడదు. వాటిపై ఆతనికి దానవిక్రయాధికార ముండగూడదు. తన తెలివి తేటలనుపయోగించుటకు ప్రతి వ్యక్తికి సంపూర్ణ స్వాతంత్ర్య ముండవలెను. అందువల్ల కలిగే లాభము తమ స్వంతమని వ్యక్తులు భావించగూడదు. ప్రతి వ్యక్తియున్ను జాతిలో ఒక భాగమె. ప్రతి మనుష్యునున్ను తన తెలివి తేటలనుపయోగించి సంపాదించిన ధనము మొదలైనవాటిని సన్నిహితసంస్థీయుల కందరికి పంచిపెడుతూవుండవలెను.

సాంఘికసమత్వము

సంఘీయుల సహకారము లేకపోతే యేవ్యక్తికూడా జీవించజాలడు. ఈసంగతి ప్రజలలో చాలామందికి తెలియదు. అందువల్ల ప్రజలలో స్వార్థపరత్వము చాలా అధికమయినది. అందువల్లనే యిపుడు దేశములోకొందరు లక్షాధికారులు గాను కొందరు భిక్షాధికారులు గాను వుండడము తటస్థిస్తున్నది. తమకు సహజముగాగల బలమును ప్రజలందరు కూడా పూర్తిగా తెలుసుకో గలిగిన యెడల యీదుస్థితి తొలగిపోయి తీరుతుంది.

దౌర్జన్యం పనికిరాదు

దౌర్జన్యంవల్ల యిటువంటి పరివర్తనము కలిగే యవకాశస్థితిగతులు యింకా చాలా చెడిపోతాయి గాని బాగుపడవు. వీదవారికికష్టము మరింత అధికమవుతాయేగాని వారి దుస్థితి తొలగదు. గనుక అహింస వెంత మాత్రము వదలగూడదు. అహింసతోనే ఈ నూతనశకం ఏర్పడవలెనని నాకోరిక.

స్వాతంత్ర్య సమత్వ మిత్రత్వములు

స్వాతంత్ర్యమును, సమానహక్కులు, మైత్రి లేక అయికమత్యము యివిమూడున్ను ముఖ్యతమములని వెనక ఫ్రాన్సుదేశమువారు ప్రకటించారు. ఇవి మూడు అన్నిదేశాలవారికి కూడా ముఖ్యతమములే. ఇవి ఫ్రాన్సుదేశీయులలో యిప్పటివరకు యేర్పడనేలేదు. ఇవన్నీ మనదేశములో యేర్పడుటకు మనము గట్టిప్రయత్నమును చెయ్యవలెను. ఈవిషయములో సంస్థానాధిపతులు జమీందారులు వణిక్పుంగవులు మొదలైన ధనికులందరు మార్గదర్శకులు కావలెను. పూటకుగతిలేనివారు మార్గదర్శకులయితే లాభము లేదు.

బ్రిటనుకు విజ్ఞప్తులు నిరపయోగమైనవి

హరిజన పత్రికలో ప్రతివారమూ నేను అత్యధికమైన స్నేహభావముతో బ్రిటను దొరతనమునకు విజ్ఞప్తులను ప్రకటిస్తూనే వున్నాను. బ్రిటను దొరతనమునకు ధనికులే మూలాధారము గనక దొరతనమువారు నా విజ్ఞప్తుల కంగీకరించక పోవచ్చును. ఇండియాలో ధనికులు తమబాధ్యతలను గుర్తించి ఆప్రకారము నడుచుకొనినయెడల బ్రిటను దొరతనమువారు లొంగకతప్పదు. కాని వీరుకూడా నా సలహాను విననని నేను స్పష్టముగా తెలుసుకో గలిగాను గనక వీరికి మూలాధారముగావున్న జనసామాన్యమునకు ప్రబోధమును కలిగించుటకు నేనిప్పుడు పూనుకున్నాను. ఈవిషయములో నా సర్వశక్తులను వినియోగిస్తాను. దీనివల్ల చాలా గొప్ప ప్రమాదము కలుగుతుందని నాకు తెలుసును గాని నేను వెనుదీయను."

మంత్రివర్గాలలో హరిజనులకుస్థానం— మహాత్ముని అభిప్రాయం

అహమదాబాదు, ఆగస్టు 2:—

—జనసంఘసభ్యుడైన వక హరిజన నాయకునకున్నూ గాంధిమహాత్మునకున్నూ జరిగిన సంభాషణలోని వివరములను గాంధిమహాత్ము డీరీతిగా ఈ వ్యాసములో వ్రాశారు నేటి హరిజనపత్రికలో యిది వెలువడ్డది.

భవిష్యత్తులో హరిజనుల హోదా

ప్ర:-భావి భారతరాజ్యాంగ విధానములో హరిజనుల కెటువంటిస్థానము లభిస్తుంది?

ఉ. అస్పృశ్యతను పాటించుట నేరమే గనుక దీని పాటించేవారందరు శిక్షార్హులవుతారు" అని భావిరాజ్యాంగవిధానములో వక నిబంధన వుండవలెను.

మంత్రిపదవులు

ప్ర:-రాష్ట్రీయశాసనసభలో సభ్యులుగా వున్న నిమ్నజాతులవారిలో మిక్కిలి హెచ్చుమందికి విశ్వసనీయులైన నిమ్నజాతి శాసనసభ్యులను మంత్రులుగా నియమించవలెనని శాసనసంఘములలో సభ్యులుగా వున్న కాంగ్రెసు మొదలైన రాజకీయపార్టీల నాయకులను మీరు కోరుతారా?

ఉ:-నే నాలాగు కోరజాలను. ఇది మిక్కిలి హానికరమైన సిద్ధాంతము. చెనుకబడివున్న సంఘములకు రక్షణ లుండవలెను గాని వాటివల్ల ఆ సంఘములకు గాని దేశమునకు గాని నష్టము కలుగగూడదు. అన్ని పక్షాల వారికిన్నికూడా విశ్వసనీయులుగా వున్న ప్రధాననాయకులుమాత్రమే మంత్రులుగా పనిచేయుట కర్హులు. ఒకరు ఒకసంఘమునకు ప్రజలవల్ల యెన్నుకోబడి ఆ సంఘములో సభ్యుడుకాగలిగిన పిమ్మట తాను ఉన్నతపదవులను బడయగోరుటకు తన తెలివితేటలమీదను పంకుకుబడిమీదను మాత్రమే అతడాధారపడవలెను.

స్థానికసంస్థలు

ప్ర:— హరిజనులకు జిల్లాబోర్డులలోను మ్యునిసిపాలిటీలలోను అధ్యక్షపదవులు లభించుటలేదు. గనక వేరువేరు వర్గములవారికి వేరువేరు సంవత్సరములలో వరుసగా యీ పదవులు లభించుటకు తగినయేర్పాటులను చేయవలె నని మీరు దొరతనమువారిని కోరుతారా?

ఉ. ఇపుడున్న ఇండియాప్రభుత్వచట్టమును నేనామోదించజాలను. ఇది రద్దయినట్లే నేను భావిస్తున్నాను. ఇది వున్నాకూడా లేనివాటిలోకి జనము. పై ప్రశ్నకు నేనంగీకరించజాలక పోవుటకు యే కారణము లను నేను తెలిపానో ఆకారణములవల్లనే దీనికికూడా నేనంగీకరించజాలను.

కాంగ్రెసుసంఘాలలో

ప్ర. మండల, రాష్ట్రీయ భారతకాంగ్రెసు సంఘములలో హరిజనులకు నూటికి యిన్నిస్థానములవంతున మీ రెందుకు నిర్ణయించగూడదు?

ఉ:-పైని తెలిపిన కారణములవల్లనే దీనికికూడా నేనంగీకరించజాలను. కాంగ్రెసు రిజిస్టరులలో నమోదు చేయబడిన హరిజనుల పేర్లవల్ల వకజిల్లాలో హరిజనులలో కాంగ్రెసుసభ్యులెందరున్నదీ తెలుస్తుంది. ఆ సంఖ్యనుబట్టి హరిజనులను జిల్లాకాంగ్రెసు సంఘములు మొదలైనవాటికి ఆ జిల్లాలో మొత్తము కాంగ్రెసు సభ్యులందరూ కలసి యెన్నుకోవలె నని భారతకాంగ్రెసు సంఘం వారొక నిబంధనను చేయవలెను. కాంగ్రెసులో పాలాసభ్యులుగా చేరిన హరిజనుల సంఖ్య మిక్కిలి తక్కువగావున్నయెడల జిల్లాకాంగ్రెసు మొదలైన సంఘములలో హరిజనుల ప్రతినిధు లుండజాలరు. గనక హరిజనులలో మిక్కిలి హెచ్చుమంది కాంగ్రెసులో చేరేలాగు కాంగ్రెసు వర్కరులు చాలా శ్రద్ధగా ప్రచారము చేయవలెను.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 3:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెషిన్ పప్పు ఆఫీసురకం	53-0-0
	54-4-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	99-0-0
ఎక్సు సెల్లర్	102-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-12-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు సెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	129-0-0 130-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్. నెల్లికుప్పం	32-2-6
"సక్రి"	37-4-9

బంగారు వెండి వరలు

చెన్నపురి, ఆగస్టు 3:— 12-30 గం.

సవరను 1-కి (టోకుధర)	39-4-0
సవరను 1-కి (చిల్లరధర)	39-6-0
మింటుబార్ గోల్డు తులా 1-కి (రెడి)	52-10-0
,, ,, (వాయి)	52-13-0
గోల్డుమూసా తులము 1-కి	52-4-0
సీమ వెండి తులము 100-కి (రెడి)	86-0-0
వెండి ,, (వాయి)	84-4-0
నండి తులం 1-కి	0-14-0

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, ఆగస్టు 3:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)

	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	19-0-0
64/2 కనుగ చలవరకం	స్టాకులేదు
84/2 నిప్పాన్ చలవరకం	—

జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)

ఫూజి 38-8-0 (150 నెం. 1)	జోతి 39-8-0
2/150 స్టార్ ఎలి ఫెంటు (10 పౌనులు)	46-0-0
2/120 నెమలి	స్టాకులేదు
2/120 స్టార్ ఎలి ఫెంటు	,,

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	10-1-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	8-0-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	13-0-0
80 నెం (5 పౌనులు)	16-8-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20 నెం గోఖుల్	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	10-0-0
40 నెం రంగవిలాస్ (10 పౌ)	15-12-0
40 నెం కామధేను (10 పౌను)	15-12-0
30 నెం పయనీరు (5 పౌ)	13-0-0
30 నెం రంగవిలాస్ (5 పౌ)	12-12-0
30 నెం. పయనీరు (5 పౌనులు)	17-12-0
30 నెం.	17-4-0
100 నెం. పయనీరు ,,	25-8-0
,, ఇతర రకాలు ,,	25-0-0
28 నెం (10 పౌ)	స్టాకులేదు
0 నెం ,,	18-0-0
2 నెం ,,	13-3-0

మదరాసు రేడియో

మంగళవారం, ఆగస్టు 4

(211; 41.27; 60.98 మీటర్లు.)

వార్తలు:— తెలుగులో వార్తలు. ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం. సాయం. 6-25 గం. రాత్రి 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం. మధ్యా. 1-30 గం. సాయం. 6-0 గం. రాత్రి 9-20 గం. బదులుదాడి. సాయం. 6-10 గం. వాణిజ్య వార్తలు. సాయం. 6-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. రాత్రి 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం. రాత్రి 9-30 గం. నండి 10 0 గం

ప్రసంగాలు:— వర్తమానవిషయాల ప్రసంగం. (తెలుగు) ఉద. 7-40 గం పిల్లలకై ప్రసారం (తెలుగు) సాయం 4-0 గం. అక్షరజ్ఞాన ప్రచార విమర్శ రాత్రి 9-0 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) సాయం. 6-35 గం.

సంగీతం:— యస్. ఆర్. వెంకటేశన్ (గాత్రం) ఉద. 8-10 గం. యస్. రాజలక్ష్మి (గాత్రం) మధ్యా. 1-35 గం. ఏ ఐ. ఆర్. విద్వాంసుడు (ఫిడేలు) మధ్యా. 2-10 గం. వి యం. కృష్ణమూర్తి (గాత్రం) సాయం. 5-0 గం. రాత్రి 9-30 గం. కే వి. జానకి (గాత్రం) సాయం. 6-45 గం. జంత్ర సమ్మేళనం. రాత్రి 7-30 గం టి కె జి గోపాలశర్మ (గాత్రం) రాత్రి 7-45 గం. నండి 9-0 గం

రికార్డులు:—ఉద. 7-0 గం; 7-50 గం. 8-40 గం. మధ్యా. 2-30 గం. సాయం. 4-30 గం; 5-45 గం. 6-20 గం.

★ బ్రిటను అపజయముపొందిన ఇండియాపరిస్థితి యేమౌనని మీ యభిప్రాయము?

★ జపానువారికి ముడిపదార్థములు అనవసరమా?

★ ఇండియాలో అనేక ముడిపదార్థములు ఉన్నవా?

★ బ్రిటన్ ఓడింపబడినయెడల ఇండియాను జపాను ఆక్రమించకుండా వుండుటకు కారణమేమైన మీకు స్ఫురించునా?

★ "వాళ్ళంటారు 'మేము మిమ్మలను విడుదల చేయుదుము' అని—కాని అది అబద్ధం" అంటూ మదాం జంగ్-కై-షక్ అన్నదానిని మీరు విశ్వసింతురా?

★ కాంగ్రెస్ కార్యవర్గము సూచించిన విధానము జపాను వారిని అవతలనే అట్టె ఆట్టగలదని మీరు నమ్మెదరా?

మీ మిత్రులను యీ ప్రశ్నలు అడగండి

మీరు యోచించుకొనండి!

జాతీయ యుద్ధరంగము

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి ఔషధములను, గ్రంథములను, అనుభూత ఔషధములను, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి ప్లాకిస్టుల అందరివద్ద కూడ లభింపగలవు.

ఘనసార చందిన్

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకుచందిని అత్తరుసీసా రు0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,

ఆయుర్వేదసమాజం పెరిగేపి, సెల్లారుజిల్లా.

నెం. 8

FREE STANDARD HEALTH

A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.

GREENFIELDS LIMITED SRINAGAR-KASHMIR

Kerala Shaving Soap

FOR ADORABLE SHAVES

ముద్దువచ్చు క్షౌరములకు కేరళ షేవింగ్ స్టిక్

ది జనరల్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.,

స్థాపితము: 1907. హెడ్డాఫీసు: అజ్మీరు.

బోనస్ అధికముగా చెల్లించువాటిలో నొకటి

ఆస్తులు ఒకకోటి రూపాయాలకు మించినది

క్లెయిములు వంటనే పరిష్కరింపబడును

అమలులో నున్న వ్యాపారం 4½ కోట్లకు మించినది. చెల్లించిన క్లెయిముల మొత్తం 80 లక్షలకు మించినది.

ఇండియా అంతటను, మంచి పారితోషికముపై పనిచేయుటకు సమర్థత, పలుకుబడిగలవారు కావలెను. వివరములకు:

బ్రాంచి మేనేజరు, 33 వార్తుచిత్రాయిపీథి, మధుర.

బ్రాంచి మేనేజరు, (మద్రాసు అండ్ బెంగుళూరు) 3 వ రోడ్డు, చామరాజపేట, బెంగుళూరుసిటీ.

బ్రహ్మదత్తగారు, బి. ఎస్సీ, ఎల్ ఎల్.బి, ఎఫ్. ఎస్. ఎస్ (లండన్), జనరల్ మానేజరు, అజ్మీరు.

ఆర్గనైజింగ్ సెక్రెటరీ, హుబ్లీ, ధార్వాడ్. ఆర్గనైజరు, 155 కాన్ స్టీట్రీట్, బెల్లారి

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టనట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహయముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావింటురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరములవలన గాని, నరములబలహీనతవలనగాని గొంతునపలన గాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. చీముకారుటమూడ అగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే వేనకవేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5 పోస్టేజి అ. 9.

ఏజంట్లు:—ఆప్సా అండు కంపెనీ, 16, సేలర్సురోడ్డు, కీల్పాక్, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.